




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 28 జనవరి 2026 | 16 పేజీలు




# జనసంద్రం!

## మేడారం మహాజాతరకు సర్వం సిద్ధం..

శివసత్తుల పూనకాలు.. ఎదురుకోళ్లతో..

సమ్మక్క-సారలమ్మ రాకకు సన్నాహాలు

పొనుగొండ్ల నుంచి బయలెల్లిన పగిడిద్దరాజు

కన్నెపల్లి నుంచి నేడు సారలమ్మ ఆగమనం





రెండు కోట్ల భక్తులు.. నాలుగు రోజుల ఆధ్యాత్మిక ప్రవాహం!

తెలంగాణ కుంభమేళా ప్రారంభం.. ములుగులో మహా ఉత్సవం!

రూ.251 కోట్ల ఏర్పాట్లు.. మేడారం ముస్తాబు!

డ్రోన్ల నిఘా, 13 వేల పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత

బస్సులు, రైళ్లు సరే.. హెలికాప్టర్‌లో అమ్మవారి దర్శనం

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరకు

దేశం నలుమూలల నుంచి భక్తులు..

వీరత్వానికి ప్రతీకగా సమ్మక్కసారలమ్మ మహాజాత

జంపన్న వాగులో పుణ్యస్నానాలు.. భక్తులతో నిండిన అడవులు

42 వేల మంది సిబ్బంది సేవలు.. యంత్రాంగం మొత్తం రంగంలోకి

కుంకుమ భరిణెతో ప్రారంభమయ్యే ఆధ్యాత్మిక మహోత్సవం

భక్తి, సంస్కృతి, విశ్వాసాల సంగమంగా మేడారం జాతర


వివరాలు 2 లో..


**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త:** డప్పులు.. కోలాటాలు.. మేళతాళాలతో శివసత్తుల పూనకాలు.. ఎదురుకోళ్లతో కేరింతల నడుమ మేడారం సమ్మక్క - సారలమ్మల మహాకుంభ మేళకు రంగం సిద్ధమైంది. గంగారం మండలం పొనుగొండ్ల నుంచి కోరిన కోర్కెలు తీర్చే సమ్మక్క భర్త పగిడిద్దరాజు మంగళవారం మేడారానికి అంగరంగ ఉత్సాహంగా బయలుదేరారు. 66 కిలోమీటర్ల పొడవునా కాలినడకన కదిలివచ్చే ఈ మహా ఘట్టానికి గిరిజన పూజారులు, ఆదివాసీ కుటుంబాలు తెర తీశారు. ఇక బుధవారం కన్నెపల్లి నుంచి సారలమ్మ తల్లి రాకతో మేడారంలో భక్తి పారవశ్యం మిన్నంటనుంది.

## పగిడిద్దరాజు పెళ్లికొడుకాయనే

### మేడారానికి బయలుదేరిన సమ్మక్క భర్త.. పోనుగొండ్లలో అంగరంగ వైభవంగా జాతర.. మహోత్సవానికి హాజరైన మంత్రి సీతక్క

**గంగారం ప్రభాతవార్త :** మహబూబాద్ జిల్లా గంగారం మండలం పోనుగొండ్ల గ్రామంలో కొలువైన పగిడిద్దరాజు మంగళవారం పెళ్ళికొడుకు అయ్యాడు తొలుత నాలుగో గోట్టుకు చెందిన పగిడిద్దరాజు వంశానికి చెందిన ఐదుగురు ఆడబిడ్డలు తెల్లవారుజామున గోమూత్రంతో ఆలయా న్ని శుద్ధిచేసి ఆలయంలో ఉన్న పడిగ లను వడ్డె లను శుద్ధి చేశారు పగిడిద్దరాజు మూల విరాట్ గా భావించే వస్తువులను పసుపు నీటితో కడిగి గద్దె ముందు శుభ్రమైన వస్త్రం పరిచి దానిమీద ఉంచారు ఆ తర్వాత ఆలయ పరిసరాలను ముగ్గులతో అలంకరించి పగిడిద్దరాజు సింహాసనాన్ని సిద్ధం చేశారు.

# జనసంద్రం!

## మేడారం మహాజాతరకు సర్వం సిద్ధం..

*రెండు కోట్ల భక్తులు.. నాలుగు రోజుల ఆధ్యాత్మిక ప్రవాహం!*
*తెలంగాణ కుంభమేళా ప్రారంభం.. ములుగులో మహా ఉత్సవం!*
*రూ.**251** కోట్ల ఏర్పాట్లు.. మేడారం ముస్తాబు!*
*డ్రోన్ల నిఘా, **13** వేల పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత*
*బస్సులు, రైళ్లు సరే.. హెలికాప్టర్‌లో అమ్మవారి దర్శనం*
*ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరకు దేశం నలుమూలల నుంచి*
*భక్తులు.. వీరత్వానికి ప్రతీకగా సమ్మక్కసారలమ్మ మహాజాత*
*జంపన్న వాగులో పుణ్యస్నానాలు.. భక్తులతో నిండిన అడవులు*
***42** వేల మంది సిబ్బంది సేవలు.. యంత్రాంగం మొత్తం రంగంలోకి*
*కుంకుమ భరిణెతో ప్రారంభమయ్యే ఆధ్యాత్మిక మహోత్సవం*
*భక్తి, సంస్కృతి, విశ్వాసాల సంగమంగా మేడారం జాతర*

**ములుగు జిల్లా క్రైమ్ జనవరి 27 - ప్రభాతవార్త:** తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఈరోజు (జనవరి 28) నుంచి ప్రారంభం కానుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవానికి దేశం నలుమూలల నుంచి రెండు కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే మేడారం పరిసర అటవీ ప్రాంతాలు, రహదారులు, వాగులు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్‌కు సుమారు 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గిరిజన పుణ్యక్షేత్రం గత కొన్ని రోజుల నుంచే జనస ంద్రంగా మారింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి గిరిజనులు, గిరిజ నేతరులు అమ్మవార్ల దర్శనానికి తరలివస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 10 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

### ప్రభుత్వ ఏర్పాట్లు విస్తృతం

జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రూ.251 కోట్లతో శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించింది. 21 శాఖలకు చెందిన 42 వేల మందికి పైగా అధికారులు, సిబ్బంది, 2,000 మంది ఆదివాసీ వాలంటీర్లు భక్తుల సేవలో నిమగ్నమయ్యారు. భద్రతా పరంగా 13 వేల మంది పోలీసుల మోహరింపు, కృత్రిమ మేధ ఆధారిత డ్రోన్లతో నిఘా కొనసాగుతోంది.

### సౌకర్యాలు  వైద్య ఏర్పాట్లు

1,418 ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలు, జంపన్న వాగు వద్ద 200 మంది గజ ఈతగాళ్లు, 30 వైద్య శిబిరాల్లో 5,192 మంది వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. పారిశుద్ధ్యానికి 5,000 మంది కార్మికులు, 5,700 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.

### రవాణా, వీఐపీ సదుపాయాలు

భక్తుల రాకపోకలకు టీజీఎస్‌ఆర్టీసీ 4,000 ప్రత్యేక బస్సులు, దక్షిణ మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ-మేడారం మధ్య హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రౌండ్ ట్రిప్ వీఐపీ దర్శనానికి రూ.35,999, ఏరియల్ వ్యూకు ఒక్కొక్కరికి రూ.4,800గా నిర్ణయించారు.

### వీరత్వానికి ప్రతీకగా జాతర

కాకతీయుల పన్నుల దోపిడీకి ఎదురొడ్డి పోరాడిన సమ్మక్క, ఆమె కుమార్తె సారలమ్మ వీరత్వాన్ని స్మరించుకుంటూ ఈ జాతర నిర్వహిస్తారు. కోయ తెగకు చెందిన ఈ తల్లీకూతుళ్లను గిరిజనులు దేవతలుగా పూజిస్తారు. సమ్మక్క చిలుకలగుట్ట వైపు వెళ్లి అదృశ్యమయ్యిన తర్వాత వెదురు చెట్టు కింద లభించిన కుంకుమ భరిణెనే ఆమె ప్రతీకగా భావిస్తారు.

### సంప్రదాయాలే ప్రాణం

వెదురు వనంలో ప్రత్యేక పూజల అనంతరం సమ్మక్క ప్రతిరూపాన్ని గద్దెల వద్దకు తీసుకురావడం, తరువాత కన్నేపల్లి నుంచి సారలమ్మను ప్రతిష్ఠించడంతో జాతర అధికారికంగా ప్రారంభమవుతుంది. భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లం (బంగారం) సమర్పించడం, జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేయడం ప్రధాన సంప్రదాయాలు.

### భక్తి-సంస్కృతి-విశ్వాసాల సంగమం

మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర కేవలం ఉత్సవం మాత్రమే కాదు.. ఇది గిరిజన సంస్కృతి, వీరత్వ చరిత్ర, ఆధ్యాత్మిక విశ్వాసాల మహాసంగమం. ప్రతి భక్తుడికి ఒక అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని అందించే ఈ మహాజాతర మరోసారి మేడారాన్ని ప్రపంచ దృష్టిలో నిలిపింది.

### నాలుగు రోజుల జాతర కార్యక్రమాలు (అధికారిక షెడ్యూల్)

#### మొదటి రోజు - జనవరి 28

సాయంత్రం 6:00 గంటలకు శ్రీ సారలమ్మ అమ్మవారు, శ్రీ గోవిందరాజు పగిడిద్దరాజులు గద్దెలకు రాకతో జాతరలో కీలక ఘట్టం ప్రారంభమవుతుంది.

#### రెండో రోజు - జనవరి 29

సాయంత్రం 6:00 గంటలకు శ్రీ సమ్మక్క అమ్మవారు గద్దెలకు రా కతో మహాజాతర ఉత్సాహం పరాకాష్టకు చేరుతుంది. ఈ ఘట్టాన్ని భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తారు.

#### మూడో రోజు - జనవరి 30

భక్తులు మొక్కుబడులు, ప్రార్థనలు, బెల్లం సమర్పణలు చేసే ప్రధాన రోజు. జంపన్న వాగులో పుణ్యస్నానాలతో భక్తి పరవశం నెలకొంటుంది.

#### నాలుగో రోజు - జనవరి 31 సాయంత్రం 6:00 గంటలకు

శ్రీ సమ్మక్క శ్రీ సారలమ్మ అమ్మవారు, శ్రీ గోవిందరాజు పగిడిద్ద రాజులు తిరుగు ప్రయాణం చేపట్టడంతో మహాజాతర అధికారికంగా ముగుస్తుంది. కట్టుదిట్టమైన భద్రత సదుపాయాలు జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.251 కోట్లతో భారీ ఏర్పాట్లు చేసింది. 13,000 మంది పోలీసుల మోహరింపు, ఏఐ ఆధారిత డ్రోన్లతో నిఘా, 42 వేల మంది సిబ్బంది, వాలంటీర్లు సేవల్లో, 4,000 ప్రత్యేక బస్సులు, 28 ప్రత్యేక రైళ్లు హెలికాప్టర్ ద్వారా వీఐపీ దర్శన సదుపాయం, వైద్య, పారిశుద్ధ్య విభాగాలు పూర్తి స్థాయిలో కొనసాగుతోంది.

# పగిడిద్దరాజు పెళ్లికొడుకాయనే

## మేడారానికి బయలుదేరిన సమ్మక్క భర్త
## పోనుగొండ్లలో అంగరంగ వైభవంగా జాతర
## మహోత్సవానికి హాజరైన మంత్రి సీతక్క

**గంగారం ప్రభాతవార్త :** మహబూబాద్ జిల్లా గంగారం మండలం పోనుగొండ్ల గ్రామంలో కొలువైన పగిడిద్దరాజు మంగళవారం పెళ్ళికొడుకు అయ్యాడు తొలుత నాలుగో గోట్టుకు చెందిన పగిడిద్దరాజు వంశానికి చెందిన ఐదుగురు ఆడబిడ్డలు తెల్లవారుజామున గోమూత్రంతో ఆలయాన్ని శుద్ధిచేసి ఆలయంలో ఉన్న పడిగ లను వడ్డె లను శుద్ధి చేశారు పగిడిద్దరాజు మూల విరాట్ గా భావించే వస్తువులను పసుపు నీటితో కడిగి గద్దె ముందు శుభ్రమైన వస్త్రం పరిచి దానిమీద ఉంచారు ఆ తర్వాత ఆలయ పరిసరాలను ముగ్గులతో అలంకరించి పగిడిద్దరాజు సింహాసనాన్ని సిద్ధం చేశారు తొమ్మిది గంటలకు ఆలయ ప్రధాన పూజారులైన పెనుక సురేందర్ రాజేశ్వర్ పురుషోత్తం రామస్వామి లక్ష్మీనరసు ఆలయం నుండి డప్పు వాద్యాలతో తలపతి పెనక పైడయ్య ఇంటికి వెళ్లారు అక్కడ సమ్మక్కకు పగిడిద్దరాజుకు తలపతి వంశానికి చెందినవారు కట్టిన కంకణాలను ధరించిన పెద్దలు తలపతి చేతుల మీదుగా పాన్పు ను తీసుకొని మేళ తాళాలు డప్పు వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ ఆలయానికి చేరుకున్నారు పగిడిద్దరాజు పాన్పు,త ళపతి ఇంటి నుంచి ఊరేగింపుగా వెళుతున్న క్రమంలో గ్రామ గిరిజన మహిళలు భక్తిశ్రద్ధలతో పగిడిద్దరాజు పాదాలను కడిగి తన్మయత్వం చెందారు ఆలయానికి చేరుకున్న పడిగలను పగిడిద్దరాజు ఆలయంలోనే గద్దెపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం పగిడిద్దరాజు ఆలయంలో ఎదురుగా ఉన్న గద్దెలపై సమ్మక్కకు సార్లమ్మకు పసుపు కుంకుమలతో పూజలు చేశారు అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి ఇక్కడి నుంచి పసుపు కుంకుమలను తీసుకొని పెళ్లి కుమారుడిగా ముస్తాబైన పగిడిద్దరాజుతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అడవి మార్గంలో వనం లోకి బయలుదేరి వెళ్లారు మేడారంలో బుధవారం సమ్మక్క మహా జాతర కు బయలుదేరిన పగిడిద్దరాజును పునుగొండ్ల గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో వన ప్రవేశానికి ఘనంగా సాగనంపారు అక్కడ సమ్మక్క ఆలయంలో పగిడిద్దరాజుతో వివాహం జరుగుతుంది దేవుళ్ళు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు, సీతక్క పూజలు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి, దానసారి సీతక్క మంగళవారం పోనుగొండ్ల గ్రామంలో పగిడిద్ద రాజు ఆలయాన్ని సందర్శించి పగిడిద్దా రాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో 24 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ గంగారం మండల అధ్యక్షులు వజ్జ సారయ్య జాడి వెంకటే శ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజీ జడ్ పిటిసి, ఈసం రమా, మూడీగా విరభద్ర పోత్తయ్య, సర్పంచాలు, మండల ప్రజలు,పోలీష్‌లు పాల్గొన్నారు.








# సమ్మక్క సారక్క జాతర ప్రాంగణాలు ముస్తాబు

**చిల్పూర్, జనవరి 27 ప్రభాతవార్త :**

తెలంగాణలో ముడో అతిపెద్ద జాతరగా పేరుగాంచి దేవాదాయశాఖ ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను జాతర ఈవోలు ఆలయ చైర్మన్లు ఏర్పాట్లు పూర్తి చేశారు. చిల్పూర్ మండలంలోని లింగంపల్లి, చిల్పూరు, శ్రీపతిపల్లి, కొండాపూర్, ఫతేపూర్ గ్రామాలల్లో నిర్వహించే వనదేవతల జాతరకు ఆలయాలు ముస్తాబు చేశారు. లింగపల్లి గ్రామంలోని జాతర ప్రాంగణం భక్తులకు సౌకర్యార్థం ఏర్పాట్లను పూర్తి చేశారు. దాదాపుగా జాతరకు మూడులక్షలయబై వేలకుపైగా భక్తులు వస్తారని ఆలయ ఈవో చిందం వంశీ, ఏసీపీ భీమ్ శర్మ, ఆలయ చైర్మన్ కడ్లకోళ్ల శ్రీనివాస్ తెలిపారు. భక్తులకు తగ్గినట్లు ఏర్పాట్లను స్థానిక సర్పంచ్ భూక్య సునితా లాలునాయక్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వాహనాల



పార్కింగ్, సీసీకెమెరాలు, తాగునీటి వసతులు, మరుగుదోడ్లు, భక్తులకు ఇబ్బందులు కలగుకుండా, పోలీసు బందోబస్తు ఏర్పాట్లకోసం ఏసీపీ బీంశర్మ, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐలు సిరిపురం నవీన్ కూమార్, బండి శ్రావణ్, నరేష్‌యాదవ్, జాతర ప్రాంగణాన్ని పరిశీలించారు. శ్రీపతిపల్లి, కొండాపూర్ రెండు గ్రామాల పరిధిలో ఉన్న జాతరకు గతంలో లక్షపైచిలుక భక్తులు హజరుయ్యారని, ఈసారి ఎక్కువగా వచ్చే అవకాశాలున్నాయని జాతర కమిటీ చైర్మన్ యోగనందరెడ్డి, సర్పంచ్లు నీల కరుణాకర్ తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చిల్పూరు. మండల కేంద్రంలోని మబ్బుగుట్ట సమీపంలో నూతనంగా వేలిసిన సమ్మక్క జాతరకు భక్తుల సౌకర్యార్థం మండలకేంద్రంలోని మబ్బుగుట్ట సమీపంలో నూతనంగా వేలిసిన సమ్మక్క జాతరకు భక్తుల సౌకర్యార్థం 25ఎకరాల స్థలం ఉన్న ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలలో హజరవుతారని దానికి తగ్గినట్లు ఏర్పాట్లును ముమ్మరంగా చేయడం జరగిందన్నారు. స్థానిక సర్పంచ్ నలిమెల అనిత, జాతర చైర్మన్ బోళ్ల రాజ్ కుమార్, జాతర కమిటి సభ్యులు తెలిపారు. అలాగే ఫతేపూర్, గార్లగడ్డండా ఫతేపూర్ పంచాయతీ పరిధిలో మల్లన్నగండి వద్ద ఉన్న జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు తగినట్లుగా ఏర్పాటుచేయడం జరగిందని సర్పంచ్ గుగులోతు లక్ష్మిఉమ్లానాయక్, జాతర చైర్మన్, కమిటీ సభ్యులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## తెలంగాణ రాష్ట్రంలో జనసేనా పార్టీని బలోపేతం చేస్తాం: సాగర్



**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జనసేనా పార్టీని బలోపేతం చేసేందుకు కార్యచరణ రూపొందించామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌సూచనల మేరకు ముందుకు సాగుతామని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్‌కే.సాగర్ అన్నారు. మంగళవారం నర్సంపేటకు వచ్చిన సందర్భంగా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం, వడ్డె ఓబన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ద్వారక కన్వెన్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనా సిద్దాంతాలు ప్రజలకు వివరిస్తామని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తామని అన్నారు. జనసేనా పార్టీలో పనిచేయడానికి యువత, మహిళలు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని రాభోయే రోజుల్లో రాష్ట్రమంతా తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి అదేవిధంగా పట్టణ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేశామని ప్రజలు జనసేనా పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మాదిరెడ్డి దామోదర్‌రెడ్డి, నాయకులు గొల్లు రాజేంద్రప్రసాద్, విజయ్‌కుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేర్గు శవకోటియాదవ్, బొగ్గు పృథ్వి, ఒర్సు రాజేందర్, గంగుల రంజిత్, సుదగాని ప్రదీప్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, యువకులు జనసేనా పార్టీలో చేరారు.

## మోడల్‌స్కూల్‌లో అడ్మీషన్లు ప్రారంభం

**నర్మెట, జనవరి 27 ప్రభాతవార్త :**



పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్లో 2026-27 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ పుష్పకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి మెయిన్ ఎంట్రీ ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఎంట్రీ అడ్మిషన్లకోసం ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నేటినుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్షలు నిర్వహింపబడతాయన్నారు. అప్లికేషన్ ఫీజు జనరల్ కేటగిరి రూపాయలు రెండు వందలు, ఇతరులకు రూపాయలు నూట ఇరవై ఐదు ఉంటాయని ఆమె తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన ద్వారా తెలిపారు.

## దాతలు సహకారం అందించాలి
## - ఎంపీడీవో కావ్య శ్రీనివాస్



**నర్మెట, జనవరి 27 ప్రభాతవార్త :**

అభివృద్ధికి దాతలు సహకారం అందించాలని ఎంపీడీవో కావ్య శ్రీనివాస్ అన్నారు. వెల్దండ ఉన్నత పాఠశాల 25వేల విలువైన వస్తువులు దాతలు మంగళవారం అందజేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో కావ్యశ్రీనివాస్ హాజరైన ఆమె మాట్లాడారు. స్వామి వివేకానంద పరపతిసంఘం వారు రూపాయలు సంఘం అధ్యక్షుడు పగిడిపల్లి దామోదర్ 5వేల విలువగల దేశం నాయకుల చిత్రపటాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, పాఠశాల సిబ్బంది దాతలను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, ఎంపీఓ వెంకట మల్లికార్జున్, కాంప్లెక్స్ హెచ్‌ఎం కీర్తి రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫామ్స్ అందచేత

**తరిగొప్పుల, జనవరి 27 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోనీ అంగన్వాడీ కేంద్రాలు 2,5లో గ్రామ సర్పంచ్ అర్జులజ్యోతి మదుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కులస్తుల అభివృద్ధికి పాటుపడుతా
## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

యాదవ కులస్తులు ఆర్థికంగా ఎదగడానికి తనవంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో 20లక్షలతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కులస్తులు సమాజంలో వెనుకుబాటు తనంతో కొట్టుమిట్లాడుతున్నారని తాతలు, ముత్తాతల నుండి మొదలుకొని నేటి తరం యువకులు సైతం గొర్ల కాపరులుగానే జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. యాదవుల అభివృద్ధి పథకం కోసం ప్రభుత్వ పథకాలను మంజూరి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సొసైటి మాజీ చైర్మన్లు బొబ్బల రమణారెడ్డి, గుజ్జుల మాధవరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, యాదవ సంఘం కుల పెద్దలు పాల్గొన్నారు.

## పోలీసులు భక్తులకు అందుబాటులో ఉండాలి



**చిల్పూర్, జనవరి 27 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం లింగంపల్లి సమ్మక్క సారక్కల జాతర ఆధ్వర్యంలో పోలీస్‌ల సమావేశంలో ఏసిపి బీమ్‌శర్మ మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ఉన్న మండలంలోని చిల్పూర్, లింగంపల్లి, శ్రీపతిఫల్లి, పతేపూర్,తాటికొండ, పిచరలో ఈనెల 28నుంచి 31 వరకు జరుగుతున్న జాతరలో పోలీస్‌లు భక్తులు అందుబాటులో ఉండాలని ఏసిపి బీమ్ శర్మ అన్నారు. భక్తులతో ఉంటూ ఎవరికీ ఎలాంటి హాని కలగకుండా చూడాలన్నారు. చైన్‌స్నాచింగ్, డబ్బుల దొంగతనాలు లేకుండా చూడాలన్నారు.పోలీస్ సిబ్బంది ఎప్పటికి అప్పుడు మైక్ సౌండ్‌లో అనౌన్స్ మెంట్ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌ఐలు సిరిపురం నవీన్‌కుమార్, శ్రవణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయతో జాతరను విజయవంతం చేయాలి



**నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త**

అధికారులు జాతర కమిటీ తో సమన్వయంగా మద్ది మేడారం జాతరను విజయవంతం చేయాలని నర్సంపేట ఆర్డీవో పి ఉమారాణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నాగరాజు పల్లి శివారు మద్ది మేడారంజాతర



ప్రాంగణంలోని ముందస్తు సమీక్షా సమావేశం తో పాటు అవగాహన సదస్సును స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘున అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో ముందుగా జాతర ప్రాంగణాన్ని పరిశీలించి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో చూడాలని ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల అధికారులకు సంబంధిత బాధ్యతలను అప్పగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఇబ్బందులు కలగకుండా జాతరను విజయవంతం చేయాలని అమీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముప్పుకృష్ణ ఎంపీడీవో శ్రీనివాసరావు. ఐ బి డి ఈ రవి. జాతర కమిటీ చైర్మన్ పబ్బు రాజేష్. కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు. జాతర పూజారి దురిశెట్టి నాగరాజు హరికృష్ణ. పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# శాంతి భద్రతల పరిరక్షణలో ఆదర్శప్రాయులు

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జున రావు**

కాటారం, జనవరి 27, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ విశేష సేవలందించిన కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, కాటారం సిఐ ఈ.నాగార్జున రావుకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, సామాజ సేవకులు చీమల రాజు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఉత్తమ



సేవలందించినందుకుగాను ప్రశంస పత్రాలను అందుకున్నారు.

ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. డిఎస్పీ సూర్యనారాయణ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఈప్రాంతంలో నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల ప్రజల్లో భరోసా కల్పిస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచారు. యువత పెడదోవ పట్టకుండా అవగాహన సదస్సులు నిర్వహించడంలో ఆయన చొరవ ప్రశంసనీయమన్నారు.

**-ప్రజల మనిషిగా కాటారం సీఐ నాగార్జున రావు..**

కాటారం సీఐగా నాగార్జున రావు శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా విధులు నిర్వహిస్తున్నారు. అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడం, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు రక్షణగా నిలవడంతో ఆయన చూపిస్తున్న నిబద్ధత అందరినీ ఆకట్టుకుంటోంది.

**-అభినందనల జల్లు...**

తమదైన శైలిలో సేవలందిస్తూ కాటారం డివిజన్ పేరును ఉన్నత స్థానంలో నిలిపిన ఇద్దరు అధికారులకు సోషల్ మీడియా వేదికగా, ప్రత్యక్షంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత పదవులు అధిష్ఠించాలని ప్రజలు, అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఆకాంక్షిస్తున్నారు.

## వనజాతరకు పోలీసు బందోబస్తు..!

**-ప్రమాదాలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు...**

**-మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు**

మహదేవపూర్, జనవరి 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా వన జాతరకు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి వచ్చే వాహనదారులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులు ప్రమాదాలకు గురికాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. కన్నేపల్లి అంతర్ రాష్ట్ర వంతెన నుండి, గస్తీ ఏర్పాటు చేశారు. శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానానికి మేడారం మహా జాతర సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని ముందస్తు సమాచారం మేరకు ఆలయం, పరిసర ప్రాంతాలలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో అదేవిధంగా ప్రమాదకర మూల మలుపుల వద్ద పోలీసు సిబ్బంది పహార కాస్తారని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కాళేశ్వరం నుండి మహదేవపూర్ వరకు ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్సైలు, 150 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వాహనదారులు మద్యం సేవించకుండా, అధిక వేగంతో వెళ్లకుండా జాగ్రత్త పడాలని వారు సూచించారు. వారితో పాటు కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి, ఆర్ ఎస్సై, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కన్నెపల్లి జెన్‌కోలో ఒంటె ప్రత్యక్షం..!

మహదేవపూర్, జనవరి 27, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కన్నెపల్లి జెన్‌కో పంప్ హౌస్ ప్రాంగణంలో మంగళవారం ఉదయం ఒంటె ఒక్కటి ప్రత్యక్షమైంది. మహారాష్ట్ర నుంచి దారి తప్పి ఈ జెన్‌కోలోకి చేరుకున్నట్లు స్థానికులు తెలిపారు. పంప్‌హౌస్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఒంటెను బయటకు వెళ్లకుండా గేట్లు మూసివేశారు. దీనిపై స్థానికులు ఆనందంగా మాట్లాడుకుంటూ, అధికారుల శ్రద్ధను ప్రశంసించారు. వన్యప్రాణుల వలసలు, దారి తప్పడాలు ఈ ప్రాంతంలో తరచుగా జరుగుతున్నాయని తెలిపారు. అధికారులు ఒంటెను సురక్షితంగా తిరిగి వదిలివేయాలని స్థానికులు కోరారు.

## అన్నారం బరాజ్‌లో పూణే నిపుణులు సాంకేతిక పరీక్షలు..!

మహదేవపూర్, జనవరి 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని సరస్వతి(అన్నారం) బరాజ్‌లో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) తుది నివేదిక ఆధారంగా సీడబ్ల్యూపీఆర్ఎస్ (సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్) పూణేకు చెందిన నిపుణుల బృందం మంగళవారం సాంకేతిక పరీక్షలు చేపట్టింది. బరాజ్ వద్ద అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ(యూపీవి) పరీక్షలతో పాటు ఇతర ఆధునిక సాంకేతిక పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని భారీ నీటిపారుదల శాఖ ఈఈ రమేష్ బాబు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధులు అత్యంత కీలకం

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధులు అత్యంత కీలకమైనవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో ఆర్ఓలకు, ఏఆర్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్ఓలు, ఏఆర్ఓలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియ, పోలింగ్ నిర్వహణ, పోలింగ్ ముగిసే వరకు అన్ని దశల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఎప్పటి కప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చే మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆఈ ముద్రమళ్ల రాజేందర్, ఆర్ఓలు, ఏ ఆర్ఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుంట్లంలో సమ్మక్క-సారలమ్మ జాతర సంబరాలు..!

మహదేవపూర్, జనవరి 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కుంట్లం గ్రామంలో ఘనంగా సమ్మక్క-సారలమ్మ జాతర మంగళవారం నుంచి ప్రారంభం అయ్యింది. ఈ జాతరకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వలుగుల సర్పంచ్ విజయలక్ష్మి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గద్దెల ప్రాంగణంలో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు. పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను పూర్తి స్థాయిలో పూర్తి చేశామని సర్పంచ్ విజయలక్ష్మి తెలిపారు. తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా ప్రత్యేకంగా బోరు ఏర్పాటు చేశామని, శుచిమార్గ సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు సహా అన్ని ముఖ్యమైన వసతులు ఏర్పాటు చేసినట్లు శంకర్ వివరించారు. గ్రామసభ సభ్యులు, స్థానికుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వారు భరోసా ఇచ్చారు. సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంతాల్లో ప్రత్యేకమైన భక్తిభావాన్ని రేకెత్తించే పండుగలలో ఈ జాతరకు ప్రాంతీయంగా వేలాది మంది భక్తులు కలిసే అవకాశం ఉందని స్థానికులు అంచనా వేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు.

## ప్రతి అధికారి ఎలాంటి పొరపాటుకు తావులేకుండా విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల నిర్వహణలో మాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలెట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో అబ్జర్వర్లు తదితర కీలక అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ ఆదేశించారు.

## మేడిగడ్డ వద్ద 'మహా'జామ్

**మరమ్మత్తుల దృష్ట్యా ఆంక్షలతో మేడిగడ్డ నుంచి మళ్లించిన వాహనాలు**

మహదేవపూర్, జనవరి 27, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం అంబటిపల్లిలోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద భారీ వాహన రద్దీతో మహా ట్రాఫిక్ జాం మంగళవారం ఏర్పడింది. మేడారం వన దేవతల జాతరకు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు ట్రాక్టర్లు, ఇతర పెద్ద వాహనాల్లో వచ్చారు. ఈ వాహనాలను మేడిగడ్డ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆపేశారు. వాహనదారులు గేట్లు తెరిచి వెళ్లేలా అనుమతించాలని అధికారులను కోరారు. అయితే సనీమీర అధికారులు ఒప్పుకోకపోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో మహారాష్ట్ర పోలీసులు ఇంజనీరింగ్ అధికారులతో కల్గచేసుకొని అనుమతి ఇవ్వాలని కోరారు. అధికారులు బ్యారేజ్ మరమ్మత్తు పనుల కారణంగా బైకులకు మాత్రమే అనుమతి, పెద్ద వాహనాలకు అసాధ్యమని స్పష్టం చేశారు. చేయాల్సింది ఏమీ లేక, భక్తులు, వాహనదారులు సిరోంచ కాళేశ్వరం మీదుగా మేడారం వైపు వివారించారు. ఈ ఘటనతో భక్తులు చాలా సేపు ఇబ్బంది పడ్డారు. మేడారం వన దేవతల జాతర జరగనున్న నేపథ్యంలో ఇలాంటి ట్రాఫిక్ నిర్వహణపై ఒక రకంగా భక్తులు ఇబ్బంది పడ్డారు. కాగా ఇలాంటి దృష్ట్యా భక్తులకు, ప్రజలకు ముందస్తు సమాచరం అందించాలని అదేవిధంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరారు.

# క్రీడలతో ఐక్యమత్యం పెంపొందుతుంది

**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

క్రీడలతో ఐక్యమత్యం, స్నేహాభావం పెంపొందుతుందని గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ గోకా రామస్వామి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ క్రీడాభిమానులకు కనువిందు చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో వరంగల్ అంజలి కిడ్నీ కేర్ జట్టు మరియు కొమ్మాల జట్టు పోటీపడగా, డాక్టర్ సముద్రాల నరేష్ కెప్టెన్‌గా ఉన్న వరంగల్ అంజలి కిడ్నీ కేర్ జట్టు అద్భుత విజయం సాధించి విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.50,016/ నగదు బహుమతి మరియు ట్రోఫీని, రన్నర్‌అప్‌గా నిలిచిన కొమ్మాల జట్టుకు రూ.25,016/ నగదు బహుమతి, ట్రోఫీని ముఖ్య అతిథులు గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ గోక రామస్వామి, ఫౌండర్ చైర్మన్ గోక వినోద్ బాబు, బోర్డు మెంబర్ గోక



స్వప్న, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, సచిన్ క్రికెట్ క్లబ్ ప్రతినిధి ఠాకూర్ రవీందర్ సింగ్, శ్రీధర్ రెడ్డి, బీరం భరత్ రెడ్డి, నాలం విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గోక రామస్వామి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయి. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. అదేవిధంగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ గోక వినోద్ బాబు మాట్లాడుతూ, సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను క్రీడలతో మేళవించడం ద్వారా సమాజంలో సానుకూలత, ఐక్యత పెరుగుతుంది. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహించి యువతకు వేదిక కల్పిస్తామని తెలిపారు. టోర్నమెంట్‌లో వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సోను, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ వంశీకృష్ణ, బెస్ట్ బ్యాటర్ వంశీకృష్ణ, బెస్ట్ బౌలర్ అన్వార్ కరం, బెస్ట్ ఫీల్డర్ యశోనాద్ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్, మల్లికార్జున్, బాలు నాయక్, ఆర్గనైజర్స్ శివ మరియు ఆయన బృందం, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# పోలీస్ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండాలి

**నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త**

మద్ది మేడారం, టేకుల మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉండాలని గ్రామీణ సీఐ సాయి రమణ ఆదేశించారు. మంగళవారం మద్ది మేడారం జాతర ప్రాంగణంలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారము పోలీస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్ది మేడారం టేకుల మేడారం జాతరకు వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా భక్తులు ట్రాఫిక్ నిబంధనలను పాటించే విధంగా పోలీసులు చూడాలని ఆయన సూచించారు. జాతరకు వచ్చే వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఆయా కూడలిలలో ఆయా కూడలిలలో పోలీసునిగా ఉండాలన్నారు. జాతరలో అపరిచిత వ్యక్తుల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. వీరి వెంట స్థానిక ఎస్సై వి గోవర్ధన్. రెండవ ఎస్ ఐ లక్ష్మారెడ్డి. నల్లబెల్లి దుగ్గొండి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలపై చిత్తశుద్ధి లేని పాలక పార్టీలు

**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త**

ఓట్లు సీట్లు అధికారం కోసం ప్రజలను మభ్యపెట్టడం తప్ప పట్టణ సమస్యలపై పాలక పార్టీలకు కనీస చిత్తశుద్ధి లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డివిజన్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన పాలక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఎంసీపీఐ(యు) పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కేశెట్టి సదానందం అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జనాభాపరంగా పట్టణ విస్తృతి పెరిగిన అభివృద్ధి పరంగా అందుకు తగిన




విధంగా లేదని అందుకు ప్రధాన కారణం పాలకుల నిర్లక్ష్యమేనని అన్నారు. నర్సంపేట పట్టణ మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నామని ప్రచార ఆర్భాటం చేస్తున్న ఆచరణలో పట్టణ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించడంలో వైఫల్యం చెందారని ఈ క్రమంలో సంపాదననే ధ్యేయంగా స్వార్థంతో పనిచేస్తున్నారని ఆరోపించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చిత్తశుద్ధితో అభివృద్ధికి బాటలు వేసే విధంగా నీతిగా నిజాయితీగా పట్టుదలతో పనిచేసే అభ్యర్థులను ఆదరించాలని డబ్బులు మద్యం ఇతర ప్రలోభాలతో ఓట్లను కొనుగోలు చేసి గెలిచి దోచుకోవాలనే అభ్యర్థులను మట్టి కరిపించి ప్రజల కోసం పరితపిస్తూ నీతిగా నిజాయితీగా సమస్యల పరిష్కారానికి పట్టణాభివృద్ధికి తోడ్పడే ఎంసిపిఐ(యు) అభ్యర్థులను ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలు అందుకు అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాషుక్, పార్టీ పట్టణ నాయకులు మోటం సురేష్, అనుమల రమేష్, బందారి మల్లేష్, సాంబన్న, రవి, రథం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి

**దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త**

పాఠశాల పనితీరుపై ప్యానెల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి గుండు రవి తెలిపారు. ప్రభుత్వ బడుల పనితీరు అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఎంపీ యుపీఎస్ ముద్దునూరు పాఠశాలను మంగళవారం ప్యానెల్ ఇన్స్పెక్షన్ ప్రత్యేక బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ గుండు రవి మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ,ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలను తనిఖీ చేయడం కోసం జిల్లా స్థాయిలో స్థాయిలో ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలల పని విధానాన్ని ఉదయం ప్రార్థనా సమావేశం పరిసరాల పరిశుభ్రత టాయిలెట్ నిర్వహణ తరగతి గదుల శుభ్రత ఆటలు లైబ్రరీ నిర్వహణ ఉపాధ్యాయుల డైరీలు ,లెసన్ ప్లాన్స్, రిపోర్టులు, జవాబు పత్రాలను ఎఫ్ఎల్ఎస్, ఎల్‌పి రిజిస్టర్ లను పాఠశాలలోని మధ్యాహ్న భోజన



కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల హాజరు శాతము వివిధ రకాల పాఠశాల రిజిస్టర్లు పరిశీలించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో యూపీ లెవెల్ పాఠశాల పరిశీలకులు నోడల్ బృందం కట్కూరి నరసింహులు,మెరుగు రఘుపతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ ప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు పొగాకు అచ్చయ్య, హరినాథ్, ఆయేషా, పద్మ పాల్గొన్నారు.

## దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గోల్యానాయక్



**నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార**

నర్సంపేట బీజేపీ పార్టీకి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్ వారితో పాటు టీడీపీ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు బూరగొని సారయ్య మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి భారతీరమేష్, గంధం నరేందర్, 10వ వార్డు అధ్యక్షులు కొలువుల వెంకటేశ్వర్లు, గోపు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు కస్తూర్బాగాంధీ విద్యార్థి ఎంపిక



**దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని సాయికీర్తన జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు, జాతీయ స్థాయి రబ్బీ పోటీలకు కే.కీర్తన ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మంజుల, పీఈటీ



లావణ్య, స్వప్నలు అన్నారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం విద్యార్థిని సాయికీర్తన, కీర్తనలను శాలువాలతో స్థానిక సర్పంచ్ బూర రాధిక చందు ఘనంగా సన్మానించారు. డిసెంబర్‌లో 1 నుంచి 3 వరకు కామారెడ్డి జిల్లా జుకల్ గ్రామంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 33 కేజీల విభాగంలో తన ప్రతిభ కనబర్చి పథకం కైవసం చేసుకున్నారు. 69వ ఎస్‌జీఎఫ్ అండర్ 14 సంవత్సరాల పోటీల్లో తెలంగాణ జట్టుకు సాయికీర్తన ఎంపికైందన్నారు. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 3 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. 69వ ఎస్‌జీఎఫ్ అండర్ 19 విభాగంలో ఈ నెల 21 నుంచి 22 వరకు మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కీర్తన ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి రబ్బీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటార న్నారు.

## పార్టీ నుండి స్వచ్ఛందంగా వైదొలిగా

**నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ నుంచి తానే స్వచ్ఛందంగా పార్టీ మారానని వల్లేపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీ విధానాలు సిద్ధాంతాలు పార్టీలో క్రమశిక్షణ లేకపోవడం అదేవిధంగా పార్టీని గ్రూపులుగా విభజించి పార్టీలో జరుగుతున్న అంతర్యుద్ధాలు కారణంగానే కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చానని అన్నారు. పార్టీ మారిన తర్వాత సస్పెండ్ చేసామని అనడం విడ్డూరమని అన్నారు . గత మూడు సంవత్సరాల క్రితం నేను టిడిపి నుండి కాంగ్రెస్ లోకి వచ్చానని శాసనసభ , లోక్ సభ ,సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారం చేసి పార్టీకి పూర్తి న్యాయం చేశానని పార్టీకి ఎలాంటి నష్టం కలిగించలేదని గ్రూపు రాజకీయాల తో తనను, సహచరులను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.

# మేడారం జాతరకు నాలుగు రోజులు సెలవ్ ప్రకటించాలి

**టి ఎస్ ఏటిఎఫ్ ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ అమలు చేయాలి**

**తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఇఓ సిద్దార్థ రెడ్డి**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** ఆసియా ఖండం లో ఆదివాసీల అతి పెద్ద జన జాతర మేడారం జాతరకు నాలుగు రోజులు సెలవ్ ప్రకటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ ను టిఎస్ ఏటిఎఫ్ నాయకులు ప్రకటనలో కోరారు.తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్ ను ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఆవిష్క రించినట్లు నాయకులు తెలిపారు.టి ఎస్ ఏ టి ఎఫ్ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీఈఓ కు అందచేసినట్లు పేర్కొన్నారు.ఉద్యోగులకు తక్షణమే పి అర్ సి ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని టి ఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీర్ల కృష్ణబాబు కోరారు.ఆసియా ఖండం లోనే ఆదివాసీ (గిరిజన)కుంభమేళ పేరుగాంచిన మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం (28,29,30,31) నాలుగు రోజులు సెలవులు ప్రకటించాలని అధికారులకు తెలియచేసారు.నూతన పింఛను విదానాన్ని రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని అన్నారు.5వ షెడ్యూల్ ప్రాంతం లోని ఉపాధ్యాయ పోస్టులను ఏజెన్సీ డీఎస్సీ ద్వారా ఆదివాసీ నిరుద్యోగులచే భర్తీ చేయాలని అన్నారు.పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని కోరారు.ప్రాథమిక పాఠశాలలో పి ఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని అన్నారు.వేసవి సెలవులలో అన్ని,కేటగిరీలలో ప్రమోషన్స్ ఇవ్వాలని అదికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఏ టి ఎఫ్ నాయకులు కోరం సంతోష్ కుమార్, జజ్జరి నాగేశ్వరరావు, బొగ్గుల లక్ష్మయ్య, చాట్ల నారాయణ, వట్టం రాంబాబు గారు, పూనెం స్వరూప, బొగ్గుల శిల్ప, పూనెం రమేష్ , కారం రాంబాబు, కట్టం రామూర్తి, విజయలక్ష్మీ, మోనిక, తుమ్మ విజయలక్ష్మీ, సర్వేశ్ , మధుసూదన్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు విద్యుత్ శాఖ సర్వం సిద్ధం

**ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్**



**ములుగు బ్యూరో ప్రభాతవార్త** మేడారం సమ్మక్క సారలమ్మ బుధవారం నుండి మహా జాతర వెలుగులు అమ్మవారి సన్నిధిలో, చుట్టుపక్కల ప్రాంతాలలో ఏర్పాట్లు చేశామని, ఎన్. పి.డి. సి. ఎల్. సి. ఎం డి. శ్రీ కాటి శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. అలాగే నాలుగు వేర్వేరు మార్గాల నుండి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేశామని,క్షేత్రస్థాయిలో విద్యుత్ పనుల పర్యవేక్షణ , ప్రతి ట్రాన్స్ ఫార్మర్ వద్ద లోడ్ పరిశీలన ఉంటుందని,రేడియో ఫ్రీక్వెన్సీ టెక్నాలజీతో 106 ట్రాన్స్ ఫార్మర్ల పర్యవేక్షణ పరిధిలో సిబ్బందికి ఎన్పీడీసీఎల్ లోగో టిషర్టుల పంపిణీ చేశామని ఆయన అన్నారు. మేడారం సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి , ఐఏఎస్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విద్యుత్ అధికారులతో మేడారంలో పర్యటించి విద్యుత్ సరఫరా తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 132 కెవి కమలాపూర్ , పస్రా , ములుగు నుండి వచ్చే 33 కెవి నాలుగు వేర్వేరు మార్గాల నుండి ప్రత్యామ్నాయ సరఫరా కోసం డి.పి. స్ట్రక్చర్తో కూడిన 8 పోల్ వ్యవస్థను పర్యవేక్షించారు .106 ట్రాన్స్ ఫార్మర్లను నేరుగా సబ్ స్టేషన్ నుండి మానిటర్ చేసేందుకు రేడియో ఫ్రీక్వెన్సీ వ్యవస్థను ఏర్పాటు చేశామని, దీని ద్వారా సమస్యను తక్షణమే గుర్తించి సరి చేయవచ్చని తెలిపారు. జాతర విధుల్లో ఉండే సిబ్బంది కోసం 55 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరికి ఏడీఈ, ఏఈ స్థాయి అధికారులు పర్యవేక్షకులుగా ఉంటారు. సమ్మక్క సబ్ స్టేషన్ వద్ద సిబ్బందికి ఎన్పీడీసీఎల్ లోగోతో కూడిన టిషర్టులను సీఎండీ పంపిణీ చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా ను ఎప్పటికప్పుడు మానిటర్ చేయడానికి 600 మంది సిబ్బందిని జాతర కొరకు నియమించడం జరిగిందని చెప్పారు . వీరందరికి అన్ని వసతులు ఏర్పాటు చేశామని 70 టెంట్లను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. తాడ్వాయి, పస్రా సబ్ స్టేషన్లను సందర్శించిన సీఎండీ కొత్తగా నిర్మిస్తున్న సెక్షన్ ఆఫీస్ మరియు గట్టమ్మ వద్ద సబ్ స్టేషన్ పనులను వేగవంతం చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు.జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో , డైరెక్టర్లు వి . మోహన్ రావు టి .మధుసూదన్ , చీఫ్ ఇంజనీర్ కె . రాజు చౌహాన్ , సీఈ ఐటి శ్రవణ్ కుమార్ , జియం ఐటి శ్రీనివాస్ , ములుగు ఎస్ఈ ఆనందం , భూపాల పల్లి ఎస్ ఈ మల్చూరు , డిఈ ములుగు పి . నాగేశ్వర రావు , డి .ఈ ఎంఆర్పి ఎం ఆర్ టి. కంస్ట్రక్షన్ సదానందం, డ్.ఈ టెక్నికల్ భాస్కర్ , ఈ ఈ సివిల్ వెంకట్ రామ్ , ఏడీఈ లు రాజేష్ , వేణుగోపాల్ , సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు .

# నేటి నుండి మహా యాత్ర షురూ

**మహా జాతర వచ్చే భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి సీతక్క**

**ములుగు బ్యూరో ప్రభాతవార్త** మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు తరలివచ్చే కోట్లాది భక్తులందరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచె ఈ మహాజాతర ప్రతి భక్తుడి హృదయంలో భక్తి భావాన్ని నింపాలని, జీవితంలో ఎదురయ్యే కష్టాలు తొలగిపోయి శాంతి, ఆనందం కలగాలని ఆమె ఆకాంక్షించారు. సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనంతో ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, సమృద్ధి ప్రసాదించాలని ప్రార్థించారు. భక్తుల సౌకర్యం, భద్రత కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. రవాణా, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధం తదితర మౌలిక వసతులు సమకూర్చామని పేర్కొన్నారు. భక్తులందరూ సురక్షితంగా దర్శనం చేసుకుని ప్రశాంతంగా తిరిగి వెళ్లాలని ఆమె కోరారు.సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరికీ శుభం కలగాలని మంత్రి సీతక్క తన ప్రకటనలో పేర్కొన్నారు.





## ములుగు వార్త

# మేడారం సమ్మక్క సార్లమ్మ సన్నిధిలో కల్లుగీత కార్మికుల క్యాలెండర్ ఆవిష్కరణ

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మేడారం జాతరలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరించిన సుప్రజ హాస్పిటల్ ఎండి శిగా విజయ్ కుమార్ గౌడ్ మేడారంహైదరాబాద్ నాగోల్ కు చెందిన సుప్రజ హాస్పిటల్ ఎండి.శిగ విజయ్ కుమార్ గౌడ్ మేడారం జాతర సందర్భంగా కుటుంబ సభ్యులతోమంగళవారం మేడారం దర్శనానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్ మరియు తాడ్వాయి కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలోవిజయ్ కుమార్ గౌడ్ ను స్వాగతం పలుకుతూ ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సమ్మక్క సారక్క ల ప్రాంగణంలో శిగా విజయకుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా సుప్రజ హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు సమ్మక్క సారక్క పోరాట స్ఫూర్తితో ఐక్యంగా ఉండి పోరాటాల సిద్ధం కావాలని కల్లు గీత కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్ తాడ్వాయి మండల కార్యదర్శి తిర్రి సంపత్ గౌడ్ మండల నాయకులు చెంగల శుభాష్ గౌడ్ పాల వీరస్వామి గౌడ్.పాలసమ్మయ్య గౌడ్ రవి గౌడ్ తో పాటు 10 మంది గీత కార్మికుల ప్రతినిధి బృందం పాల్గొన్నారు.

# మేడారం జాతరకు బస్సులు ప్రారంభం

**ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ శ్రీల**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 27:** ఏటూర్ నాగారం నుండి మేడారం జాతరకు సత్తుపల్లి డిపో నుండి ఏర్పాటు చేసిన బస్సులను స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం నుండి మేడారం జాతర కు 18 బస్సులను ఏర్పాటు చేయడం , ఎన్నో సంవత్సరాలుగా మేడారం జాతరకు సత్తుపల్లి డిపో సేవలు అందించడం అభినందనీయం అన్నారు ఈనెల 31వ తేదీ వరకు సత్తుపల్లి డిపో వారు ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్ లను ఏటూర్ నాగారం, వెంకటాపురం, చర్ల మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా ప్రయాణికులను కోరారు. .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ మల్లయ్య, వార్డు సభ్యులు, సత్తుపల్లి డిపో నుండి స్టేషన్ మేనేజర్ ఆనందం, జుతీవీ కిన్నెర ఆనందరావు,తిదీది లు కిరణ్ బాబు, వెంకటయ్య, సిబ్బంది ఎన్ రామకృష్ణ, రమణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రెడిట్ కార్డ్ అమోంట్ ఇంక్రిస్ పేరుతో మోసలకు పాల్పడుతున వ్యక్తి అరెస్ట్

**జనవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:క్రెడిట్ కార్డ్ అమోంట్ ఇంక్రిస్ చేస్తాను అని, అమాయకుల క్రెడిట్ కార్డ్స్ నుండి అమోంట్ ట్రాన్స్ఫర్ చేసుకుంటూ మోసం చేస్తున్న బలోజు అఖిల్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు. బలోజ్ అఖిల్ ఇంతకుముందు ఎస్బిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్స్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేసినప్పుడు తన దగ్గరకు వచ్చిన కస్టమర్స్ ని మోసం చేసి క్రెడిట్ కార్డు అమోంట్ లిమిట్ ఇంక్రీజ్ పేరుతో మోసం చేసి తన అకౌంట్ లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకోగా సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా విషయం తెలిసి ఎస్బిఐ బ్యాంకు వారు ఇతనిని పని నుండి తీసివేశారు, ఆ తర్వాత కూడా తాను ఎస్బిఐలో ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్నాను అని చెప్పి తనకు తెలిసిన పాత కస్టమర్ల దగ్గరికి వెళ్లి క్రెడిట్ కార్డు అమోంటు లిమిట్ ఇంక్రీజ్ చేస్తానని చెప్పి హనుమకొండ కు చెందిన ముగ్గురు బాధితుల దగ్గర నుండి సుమారు రెండు లక్షలు తన అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేసుకున్నాడు, అదేవిధంగా హుస్నాబాద్ కు చెందిన బాధితుని నుండి 1,40,000 ట్రాన్స్ఫర్ చేసుకొని మోసం చేశాడు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సర్వీస్ సెంటర్/ మీసేవ సెంటర్ మరియు ఇతర రిటైలర్స్ వారు క్రెడిట్ కార్డ్ హోల్డర్ ఫిజికల్ గా మీదగ్గరికి రాకుండా, ఎవరితో అయిన కార్డ్ పంపిన, మరొక వ్యక్తి కార్డ్ తెచ్చి ట్రాన్స్ఫర్ చేయమని చెప్పినా , అమోంట్ ట్రాన్స్ఫర్ చేయకూడదు. ఫోన్లో మాట్లాడి ఓటిపి చెప్పి కూడా అమోంటు ట్రాన్స్ఫర్ చేయకూడదు, ఒక వేళ గుర్తు తెలియని వ్యక్తులు తెచ్చిన కార్డ్స్ తో అమోంట్ ట్రాన్స్ఫర్ చేసినచో తదుపరి చర్యలకు భాధ్యులు అవుతారని హెచ్చరించారు. నిందితుని వద్దనుండి 20 ఆస్థా కారు, మరియు 10,000 రూపాయలు నగదు ఒక గూగుల్ మొబైల్ ఫోన్ (30,000 వేల విలువ) సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు సిబ్బంది వారితో క్రెడిట్ కార్డు సంబంధించిన విషయాలు చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తో పాటు హన్మకొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరూరి యూటర్న్, మరి మీరు

**?వ్యక్తు లా.......... విలువ లా?**

**సందిగ్ధంలో అనుచర వర్గం**

**.హసన్ పర్తి, జనవరి 27, ప్రభాతవార్త.**

జండా మోయని కార్యకర్తలు , కార్యకర్తను కాపాడని నాయకులు ఎండమావి లాంటివారని, ఆ ఎండ కంటికి కనపడిన ఒంటికి తగలదని రాజకీయ చరిత్రలో ఎన్నోసార్లు రుజువైన విషయం విధితమే .పాపం చదరంగంలో కదులెన్నో తెలవకున్న ,రాజకీయ చదరంగం ఆడేద్దామని కండువాలు మార్చిన జండా మోయని కార్యకర్తల పయనం వ్యక్తి వెంట నా ? లేక విలువల వెంట నా? అని ఆరూరి వెంట వెళ్లిన వ్యక్తులు సందిగ్ధంలో పడినట్లు ఆయా గ్రామాల ప్రజలు వేచి చూస్తున్నారు. స్థానికంగా ప్రజా బలాన్ని కూడగట్టి 30 ఏళ్ల పాటు నాయకులను తన వద్దకు తెచ్చుకున్న గత నాయకులు చేసినది రాజకీయమా?, లేక ప్రజాబలం లేకుండా నాయకుని వెంట వెళ్లి బొక్క బోర్ల పడుతున్న వారు చేస్తున్నది రాజకీయమా? పార్టీ జెండా మోయకుండా కండువాలు కప్పుకొని కలిసి పోదాం అనుకున్న కార్యకర్తలు ఆలోచించుకోవాలి. స్థానిక ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలు తమ సమస్యలుగా భావించి వాటి పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసి అధికార పార్టీ నాయకుల మెడలు వంచి ప్రజల పక్షాన నిలబడిన ప్రతి కార్యకర్త ప్రజల దృష్టిలో నాయకుడేనని గ్రహించినప్పుడు కండువాలు అవసరం లేని నాయకుడిగా నిలబడతారని గ్రహించి ఉంటే ఇప్పుడు ఈ సందిగ్ధం ఆవహించి ఉండేది కాదు కదా



అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాలచక్రంలో తిరుగుతున్న మనం దాన్ని మరిచి వ్యక్తుల చుట్టూ తిరగడం ఎప్పుడైతే మొదలుపెట్టామో అప్పుడే కాలచక్రంలో మన విలువను కోల్పోయి వ్యక్తి దృష్టిలో దిగజారిపోతున్నాము. కాలంతో వచ్చే విలువ కలకాలం ఉంటే, వ్యక్తితో వచ్చే విలువ కండువా మారితే పోతుంది. సందిగ్ధంలో ఉన్న ఆరూరి అనుచర వర్గం వ్యక్తి వైపు వెళుతుందా,విలువల వైపు వెళుతుందా వేచి చూడాలి....

# చైల్డ్ ట్రాకింగ్ అండ్ మానిటరింగ్ సిస్టం ప్రారంభించిన డిసిపి

**కాజీపేట్ జనవరి27(ప్రభాతవార్త**

)కాజీపేట రైల్వే స్టేడియం నందు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చైల్డ్ ట్రాకింగ్ అండ్ మానిటరింగ్ సిస్టం కు సంబంధించినటువంటి క్యాంపును సెంట్రల్ జోన్ డిసిపి,దార.కవిత ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పిల్లల భద్రత, ఆరోగ్యం, విద్యాపరమైన వివరాలను పర్యవేక్షి ంచడానికి రూపొందించబడిన సాంకేతిక వ్యవస్థ జిపిఎస్, మొబైల్ యాప్‌లు, క్యూఆర్,కోడ్ రిస్ట్‌బ్యాండ్‌ల ద్వారా, ఇది నిజసమయ స్థానాన్ని ట్రాక్ చేస్తుంది, తప్పిపోయిన పిల్లలను కనుగొనడంలో,సహాయపడుతుంది. మేడారం వంటి పెద్దజాతరలలో,ఇది పిల్లల,ఆచూకీని కనిపెట్టడానికి,ఉపయోగించబడుతుంది.అన్నారు ఈ



కార్యక్రమంలో ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్,నర్మదా,కాజీపేట ఏసిపి, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట్రాఫిక్,సిఐ,పి.వెంకన్న, కాజీపేట సిఐ, ఎం.సుధాకర్ రెడ్డి, కాజీపేట ఎస్ఐలు, ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర,ఈ క్యాంప్ ను ప్రారంభం చేసి పిల్లలకు ట్రాకింగ్ కార్డ్స్ ను అమర్చారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అప్పయ్య

**..ఆత్మకూరు ప్రభాతవార్త జనవరి 27**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అప్పయ్య అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జాతీయ రహదారిపై ఊరుగొండ, గూడెప్పాడు, కటాక్షపూర్, అక్కంపేట ప్రధాన ఆర్చి వద్ద మెడికల్ ఎమర్జెన్సీ సబ్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సెంటర్స్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న 22 మినీ మేడారం జాతరలలో వైద్య సేవలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతర సబ్ సెంటర్ లో కరెంటు, గ్రౌండ్ మ్యాట్, టాప్ మ్యాప్, తాగు నీరు లాంటి సౌకర్యాలు కల్పించాలని డాక్టర్ స్పందన ఈవో దృష్టికి తీసుకెళ్లినట్టు జిల్లా వైద్య అధికారికి తెలిపారు. వెంటనే స్పందించిన జిల్లా వైద్యాధికారి సౌకర్యాలు కల్పించాలని ఈవో ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు ఇస్తున్న చికిత్సలు, మందుల నిల్వాలు, రికార్డుల నిర్వహణపై ప్రత్యేకంగా పరిశీలించారు. పరిశుభ్రత, సిబ్బంది హాజరు, ప్రసూతి సేవలు, అత్యవసర సేవల అమలుపై వైద్యాధికారి స్పందనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిరక్ష ్యంల్లి వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని డీఎంహెచ్వో తెలిపారు. ఈ తనిఖీలో స్పెషల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ స్పందన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# మీడియా సెంటర్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా మేడారంలో సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా జాతర కవరేజ్ కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మీడియా సెంటర్ ను ప్రారంబించారు.మేడారం జాతరను ప్రపంచానికి చాటి చెప్పడానికి ముఖ్యమైన మీడియా మిత్రుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటరు ప్రారంభించామని మంత్రి సీతక్క వెల్లడించారు జాతర ప్రఖ్యాతి పెంచడానికి మీడియా చాలా ముఖ్యమని మంత్రి సీతక్క మీడియా మిత్రులందరికీ జాతర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య రాష్ట్ర,జిల్లా మీడియా మిత్రులు, అధికారులు పాల్గొన్నారు.






# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

**చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. నేటి నుండి మూడు రోజులపాటు జనవరి 30 వరకు నామినేషన్ల స్వీకరణ, జనవరి 31న పరిశీలన, ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ 13న ఎన్నికల కౌంటింగ్ ను ఉంటుందని షెడ్యూల్లో వివరించారు. నేటినుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.



# ప్రభుత్వ భూములను వేలం వేస్తే అడ్డుకుంటాం

హనుమకొండ బ్యూరో:జనవరి 27.(ప్రభాత వార్త)



ప్రభుత్వ భూములను వేలం వేస్తే వామపక్షాలు, ఇతర ప్రజా సంఘాలతో కలిసి అడ్డుకుంటామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు హెచ్చరించారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ లో వామపక్ష, ఇతర పార్టీల, ప్రజా సంఘాల హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో వామపక్ష, డెమోక్రటిక్ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత పది సంవత్సరాలలో వరంగల్ మహానగరంలో అనేక సంవత్సరాల నుండి ప్రజలు కాపాడిన ప్రభుత్వ భూములలో కబ్జాలు చేయడం, పార్టీల భవనాలు కట్టడం, నాయకులే తీసుకోవడం జరిగిందని, కుడా ద్వారా నిర్మించిన కాంప్లెక్స్ (బస్టాండ్ వద్ద) రిలీజ్ ఇవ్వడం మొదలగు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు జరిగాయన్నారు. ప్రధానంగా ప్రభుత్వ భూములను రక్షి ంచాలని, గత పాలకులు చేసిన తప్పుడు లీజులను రద్దు చేయాలని, ప్రభుత్వ భూములు, కుడా భూముల అమ్మకాలను నిలిపివేయాలని, రాబోవు తరాలకు ప్రజల అవసరాలకు ఉండేలా పకడ్బందిగా హద్దులు ఏర్పాటు చేసి రక్షి ంచాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. బాలసముద్రంలో అనేక పార్కులు ఉన్నాయని, పార్కులు స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని, లేదా ప్రైవేట్ వ్యక్తులకు కేటాయింపులు అవకాశం ఉండకూడదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, అధికార దుర్వినియోగం చేసి, సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించి, బాలసముద్రంలో పార్కులో అన్ని నిబంధనలు ఉల్లంఘించి బిఆర్ఎస్ కార్యాలయానికి అక్రమంగా నిర్మాణం చేశారన్నారు. న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ కన్వీనర్ పుల్లూరు సుధాకర్, ప్రజా వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ తిరునగరి శేషు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు మోతె లింగారెడ్డి, ఎన్ ఎ స్టాలిన్, ఎదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, కొట్టేపాక రవి, సిపిఎం నాయకులు రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, మంద సంపత్, వీరన్న, ఎంసిపిఐ(యు) రాజి రెడ్డి, సీతారాములు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు ఇతర రాజకీయ పార్టీల నాయకులు సుమన్, వంశీ కృష్ణ, ప్రజా సంఘాల జిల్లా నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.




## పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నాం

ప్రభాతవార్త సుబేదారి

:ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది..ఎమ్మెల్యే గా నా దృష్టికి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నా..రూ.35 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం పనులకు కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే నాయిని..పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని హామీ..గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి సీడీఎఫ్ నుంచి నిధులు ఇస్తానని వెల్లడి.గడిచిన పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు కేవలం రెండేళ్లలో పూర్తి చేస్తున్నామని,రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారుఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వారివెంట కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ మోహన్ రావు,డివిజన్ అధ్యక్షులు సురేందర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, రాజ్ కుమార్,సత్తు రమేష్,నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ 2025 మండల స్థాయిలో క్రీడా ఎంపికలు

ధర్మసాగర్ జనవరి 27 (ప్రభాతవార్త ):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి రామ్ దన్ ఎంపీడీవో అనిల్ కుమార్ అధ్యక్షతన సీఎం కప్ 2025 మండల స్థాయి క్రీడల నిర్వహణకు సంబంధించిన మండల క్రీడా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జనవరి 29 వ తేదీన గురువారం ధర్మసాగర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సి ఎం కప్ 2025 మండల స్థాయి క్రీడా ఎంపికలు అథ్లెటిక్స్ ఫుట్బాల్ కబడ్డీ కరాటే ఖో ఖో వాలీబాల్ యోగ క్రీడా విభాగాలలో నిర్వహించబడునని మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా ఎంపిక పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని



తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తో 29 వ తేదీ గురువారం రోజున ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9గంటలకు హాజరు కావాలన్నారు. సీఎం కప్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఎస్ జి ఎఫ్ ఐ మండల కార్యదర్శి ఫిజికల్ డైరెక్టర్ ఎం మైసయ్య 9908630095 ఫిజికల్ డైరెక్టర్ టి శైలేందర్ సింగ్ 9949678988 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

ధర్మసాగర్ జనవరి 27 (ప్రభాతవార్త )



:ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గంగారపు బాలస్వామి ఉపసర్పంచ్ కొలిపాక శిరీష విజయడైరీ చైర్మన్ పెరుమాండ్ల మహేందర్ పెద్దపెండ్యాల పశు వైద్యాధికారి డా బి ప్రియాంక హాజరై ప్రారభించారు. ఈ శిబిరంలో పెద్దపెండ్యాల పశువైద్యాధికారి డా బి ప్రియాంక పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 56పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. 26దూడ లకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్ వైజర్ వై.రాజేశ్వర్ రావు గోపాలమిత్రలు కే కొమురయ్య జీ.రజాక్ ఎన్.సందీప్ వలిగే రాజు పశువైద్య సిబ్బంది శ్రీనివాస్ గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ మేడారం సన్నద్ధత సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్టీసీ ఎండి వై నాగిరెడ్డి ఐపీఎస్

జనవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

భక్తులకు ఇబ్బంది లేకుండా రవాణా, ట్రాఫిక్ నిర్వహణపై సోమవారం టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో సన్నద్ధత సమావేశం హన్మకొండ ములుగు రోడ్డు లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్లో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి వై. నాగిరెడ్డి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, చివరి ప్రయాణికుడికి కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యాలు అందించడమే టీజీఎస్ఆర్టీసీ ముఖ్య లక్ష ్యం అని తెలిపారు.. అలాగే అశోక్ కుమార్ ఐపీఎస్, ఎస్పీ, జగిత్యాల, మాట్లాడుతూ ప్రస్తుతం మేడారం బేస్ క్యాంప్ ఇన్‌చార్జ్‌గా ఉన్న వారు సమావేశాన్ని ఉద్దేశించి, భక్తులకు రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ అధికారులతో పోలీసులు సమన్వయంగా పనిచేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ



సన్నద్ధత సమావేశంలో ఈడీ (ఆపరేషన్స్), మునిశేఖర్, ఈడీ (ఎంజినీరింగ్), ఈడీ (కరీంనగర్ జోన్) సోలోమాన్, వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను, టీ జి ఎస్ ఆర్ టి సి అన్ని రీజినల్ మేనేజర్ల, సీనియర్ స్కేల్ అధికారులు, జూనియర్ స్కేల్ అధికారులు, మరియు కార్పొరేషన్ సూపర్వైజర్లు, భక్తుల హితాన్ని దృష్టిలో పెట్టుకుని, రవాణా సేవలు, ట్రాఫిక్ నిర్వహణ మరియు భద్రత విషయంలో టీజీఎస్ఆర్టీసీ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ మేడారం జాతర 2026 ను ఎటువంటి ఇబ్బంది లేకుండా జయప్రదం చేస్తామని ఈ సమావేశంలో ప్రతిజ్ఞ తీసుకున్నారు.

## అమ్మవారిపేట మేడారం జాతరనుసందర్శించిన డిసిపి,ఎసిపి,కాజిపేట్

జనవరి27(ప్రభాతవార్త)



కాజిపేట్ మండలం అమ్మవారిపేట మేడారం జాతర సందర్భంగా సెంట్రల్ జోన్‌డిసిపి,దార.కవిత,ఎసిపి,కాజిపేట్,పి.ప్రశాంత్ రెడ్డి జాతర ప్రాంతాన్ని సందర్శించారు. బందోబస్తు విధులు, భద్రతా ఏర్పాట్లు ఆలయ ప్రాంగణంలో శాంతి, ప్రశాంతతను కాపాడుకోవడంపై సూచనలు ఇచ్చారు. ఆలయాల్లో రద్దీ సమయాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా, అవాంఛనీయ సంఘటనలను అరికట్టేందుకు పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి. క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రైవేట్ సెక్యూరిటీ సమన్వయంతో ఆలయ పరిసరాలను సురక్షి తంగా ఉంచాలి. భక్తులు రద్దీగా ఉన్నప్పుడు క్యూ తోపులాటలు జరగకుండా నిర్వహించాలని ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు చేయాలి ఉత్సవాల సమయాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలతో బందోబస్తు నిర్వహించాలి,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్, కాజిపేట్ ఇన్స్పెక్టర్,ఎం.సుధాకర్ రెడ్డి, మడికొండ ఎస్సైలు,జ.రాజబాబు, పి.రాజ్ కుమార్, జాతర కమిటీ చైర్మన్,జాతర కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో మహిమాన్వితమైన సమ్మక్క జన్మస్థానం అగ్రంపాడు

వనదేవతల దర్శనాలతో తీరుతున్న భక్తుల కోరికలు

ఆత్మకూర్ ప్రభాత వార్త జనవరి 27

హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలో ఉన్న సమ్మక్క-సారలమ్మ వనదేవతల జన్మస్థానం ఈ రోజుల్లో భక్తుల రాకతో పుణ్యక్షేత్రంగా కళకళలాడుతోంది. సుమారు వెయ్యి సంవత్సరాలుగా భక్తుల పూజలు అందుకుంటున్న వనదేవతలు తమ మహిమతో భక్తుల కోరికలను నెరవేరుస్తున్నాయని భక్తులు విశ్వసిస్తున్నారు. ఎంతో మహిమాన్వితమైన ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకున్న భక్తులు, భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు పూజలు అర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. కోరిన కోరికలు తీరడంతో తిరిగి కుటుంబసమేతంగా వచ్చి అమ్మవార్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.



# మహాశివరాత్రి, రంజాన్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త: జనవరి 27**

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఉదయం మహాశివరాత్రి, రంజాన్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వేద పండితులు, ముస్లిం పెద్దలు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అధికారులు హాజరై మహాశివరాత్రి, రంజాన్ పర్వదినాల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పిబ్రవరిలో నెలలో ప్రారంభమయ్యే రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తారని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా




దేవాలయాలు, మసీదుల వద్ద కలరింగ్, లైటింగ్, క్లీనింగ్, తాగునీటి సౌకర్యాలు, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాధాన్యత ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారుఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ బల్దియా తరఫున చేయవలసిన ఏర్పాట్లను చేపడతామని మున్సిపల్ వాటర్ సప్లై ను సమయానుకూలంగా విడుదల చేయుటకు ప్రయత్నం చేస్తామని, అవే కాకుండా మున్సిపల్ పరిధిలో చేయవలసిన అన్ని ఏర్పాట్లను చేయుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి ధారా కవిత మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి త్రి, జిల్లా మైనారిటీ అధికారి రమేష్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత జిల్లా అధికారులు, వేద పండితులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం శిక్షణ తరగతులు పూర్తి

### ప్రభుత్వం పాఠశాల ప్రిన్సిపాల్ జి పోషయ్య

**వర్ధన్నపేట/వరంగల్ జనవరి 27 ప్రభాతవార్త**



దమ్మన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం మంగళవారం తో ముగిసింది. శిక్షణ పొందిన ఐదుగురు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వర్ధన్నపేట విద్యార్థులు ఈ నెల 27 28 29 30 మేడారంలో జరగబోయే సమ్మక్క సారక్క జాతరకు సేవలు అందించడానికి సెలెక్ట్ అయ్యారని ప్రిన్సిపాల్ జి పోషయ్య తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నారాయణ ఆధ్వర్యంలో మేడారం జాతరలో భక్తులకు సేవ చేయడానికి వెళ్లానున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని రాబోయే ప్రభుత్వ సేవా కార్యక్రమాలలో ఈ అనుభవాన్ని ఉపయోగించుకొని మరింతగా సమాజ సేవలో భాగస్వాములు అవుతారని ప్రిన్సిపాల్ జి పోషయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మణిగి రెడ్డి అప్ప ఆకాంక్షి ంచారు.

## కీర్తి నగర్ లో వాసవి మాత కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎంఎల్ఏ

**గీసుగొండ ప్రభాతవార్త .**



మంగళవారం రోజున వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16 డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ ప్రకాష్ రెడ్డి ,వరంగల్ మేయర్ గుండు సుధారాణి ,మున్సిపల్ కమిషనర్ ఛిచాహత్ బాజ్పై గార్లతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొదట కట్ట మల్లన్న మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వాగ్దానం చేసారు. 16వ డివిజన్ పరిధిలోని "కీర్తి నగర్ వాసవి మాత కమ్యూనిటీ హాలు"ను ప్రారంభించారు. జాన్ పాకలో సి సి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, 15వ డివిజన్ లోని గొర్రెకుంట సిసి రోడ్డు, సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు ,పోతరాజు పల్లి గ్రామంలో వర్షపు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన , మొగిలిచర్ల గ్రామంలో సీసీ రోడ్డు అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ విధంగా పలు దిక్కుల సీసీ రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.

## దేశ వ్యాప్త సమ్మె కు మద్దతు గా కార్మికులు

**వరంగల్ సిటి జనవరి27 ప్రభాతవార్త**

ఫిబ్రవరి 12వ తారీకు జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజా రెడ్డి కి అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించే తీరు కార్మికుల కు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. లేబర్ కోడ్ లతో కార్పొరేట్ కంపెనీల దోచి పెడుతుందని తెలిపారు. దాని లో భాగంగా దేశ వ్యాప్త సమ్మె కు వరంగల్ మున్సిపల్ కార్మికులు సన్నద్ధం అవుతున్నారని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య, నరేష్, వరంగల్, హనుమకొండ జిల్లాల మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సింగారపు కృష్ణ, రెంటాల కోటేశ్వర్, కార్యదర్శులు జన్ను ప్రకాష్, బరుపట్ల మహేష్, సాంబయ్య, నవీన్ నవనీత, సుజాత, కవిత, సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయుల నాటి రాతి శిల్పాలు అద్భుతం

**వరంగల్ సిటి జనవరి27 ప్రభాతవార్త**



కాకతీయుల నాటి నల్ల రాతి శిల్పాలు అద్భుతం అని వివిధ దేశాల పర్యాటకులు అన్నారు. మంగళవారం నాడు వివిధ దేశాల నుండి విచ్చేసిన 25 మంది పర్యాటకులు ఖిలా వరంగల్ కోటలో సందడి చేశారు. కాకతీయుల చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటను వివిధ దేశాల నుండి వచ్చిన వారు కోట ను సందర్శించారు. ఈ క్రమం లో తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ వారికి ఒక్కొక్క శిల్ప సౌందర్యాన్ని వివరించారు. కళాతోరణం దాని విశిష్టత స్వయంభు ఆలయంలోని నాట్య మండపం నంది బ్రహ్మసూత్ర శివలింగం సూర్య దేవాలయం రామాలయం ఏకశిలా కొండ కుష్మహల్ శృంగారపు బావి వాటి విశిష్టతను వివరించారు. అనంతరం రాతి కోటపై ఉన్న సెంటి టవర్ పై నుండి మెట్ల అద్భుతాన్ని తిలకించి కొనియాడారు. కాకతీయులు గొప్ప కట్టడాలను తమ కెమెరాల్లో జ్ఞాపకాలు గా బంధించారు.

## ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**వరంగల్ సిటి జనవరి27 ప్రభాతవార్త**

మేడారం జాతరలో ప్లాస్టిక్ నివారించే క్రమంలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి జ్యూటుతో తయారు చేసిన బ్యాగులను ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ పంపిణీ చేశారు. సమ్మక్కసారలమ్మ జాతరలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించే క్రమంలో జ్యూట్ తో తయారు చేసినట్లు, అలాగే ప్లాస్టిక్ నివారణ కోసం ప్రతి ఒక్కరు భాద్యతలు గా తీసుకుని జ్యూట్ బ్యాగు లు వాడాలని తెలిపారు. జాతర పోయే భక్తులు బంగారం, ఇతర వస్తువులను కవర్లో తీసుకపోవడాన్ని గుర్తించి, వాటిని నిరోధించే క్రమంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఇంతేజార్ గంజ్ సీఐ ఎంఎ షుకూర్ తో కలిసి పంపిణీ చేశారు.



## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన టిఎన్జీవోస్ నేతలు

**వరంగల్ సిటీ జనవరి 27 ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ సత్య శారద దేవిని సన్మానించారు. ఇటీవల ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో మోడల్ పోలింగ్ కేంద్రల ఏర్పాటు, ఉద్యోగుల కు ఉత్తమ శిక్షణ నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ద్వారా ఉత్తమ అవార్డు ను స్వీకరించిన విషయం విధితమే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి డా సత్య శారదా దేవి ఐఎఎస్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగుల సమన్వయంతో ఇట్టి అవార్డు స్వీకరించడం జరిగిందని తెలిపారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ భూ సేకరణ ఉద్యోగుల ప్రజల సహకారంతో పూర్తి చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్యోగులుగా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో స్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు లావుడియా హేమానాయక్ ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, రజనీకాంత్, సహయ కార్యదర్శి లు సుభాష్, గంగాధర్, పద్మ, మానస, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య, భాను ప్రకాష్, సిటీ యూనిట్ కార్యదర్శి మధుచంద్ర, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్, రఘు విద్యాశాఖాఫోరం అధ్యక్షులు నాగరాజు, చందు జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, సతీష్, ఆనందరావు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళపేర జోరుగా అక్రమ ఇసుకదందా..!

**- రైతులను బెదిరిస్తున్న ఇసుకమాఫియా దళారులు**

**- ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు**

**- రంగంలోకి దిగిన పలుశాఖల అధికారులు**

**- రెవెన్యూ అనుమతిలేకుండా రవాణాచేస్తే కేసులు తప్పవు- ఎస్ఐ ఎస్కె.హమీద్**





**బచ్చన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలోని పెద్దవాగు ఇసుకపై ఇసుక మాఫియా నిబంధనలకు విరుద్ధంగా రేయింబవళ్లు అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతోందని రైతులు తిరుగుబద్దారు. కొంతమంది ఇసుకమాఫియా దళారులు ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పనులపేరుతో అనుమతుల మాటున ఇసుకను కమర్షియల్ అవసరాలకు తరలిస్తూ లక్షలాది రూపాయల సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దోపిడీ వల్ల రైతులు తమ బోరు బావులు ఎండిపోయి భూగర్భ జలాలు పడిపోవడమే కాకుండా, పర్యావరణానికి తీవ్ర ముప్పు కలుగుతోందని, అక్రమ ఇసుక దందాను నిలిపివేయాలని రైతులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం 8గంటల వరకే దాదాపు 25 ట్రాక్టర్లు వాగులోకి వచ్చాయని, ఇందులో కేవలం నాలుగు ట్రాక్టర్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రూ.3 కోట్ల 30లక్షలతో ప్రభుత్వం చెక్డ్యామ్ నిర్మిస్తే చెక్ డ్యాం కిందనే గోతులుతవ్వి ఇసుక దందా రవాణా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక దందాపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతోనే ఇసుక దళారుల సొమ్ము చేసుకొని రైతులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాత్రివేళ కూడా కొందరు ఇసుక దందాను కొనసాగిస్తున్నారని, ఇప్పటికే తమ భూములు కోతకు గురై నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై పోలీసు, రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం వల్ల రైతుల సహకరించాలని, రెవిన్యూ అధికారులు, రైతుల భూములవద్ద ఇసుక తోడేయ్యకుండా ప్రభుత్వ పోరంబోకు భూములోనే ఇకనుండి హద్దులు చూపిస్తారని, ఈ ప్రాంతంలోనే ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలించాలని వారు సూచించారు. రైతుల భూములవద్ద కానీ, చెక్ డ్యాములవద్ద కానీ ఇసుకతోడేస్తే రైతులు తమకు ఫిర్యాదు చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని ఎస్ఐ హమీద్ వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ఏఆర్ఐ మునివర్, గ్రామ రెవెన్యూ అధికారి పోశయ్య, రైతులు, ఇసుక వ్యాపారులు, డ్రైవర్లు పలువురు పాల్గొన్నారు.

# పత్రికా విలువలను గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు



**బచ్చన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త :**

పత్రికా విలువలను గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు అని సామాజిక సేవా కార్యకర్త, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గంగరబోయిన మహేందర్ అన్నారు. తెలంగాణలో జర్నలిజం విలువలను కాపాడేందుకు నకిలీ గుర్తింపులను అరికట్టేందుకు, అక్రిడిటేషన్ (గుర్తింపు) ఉన్న జర్నలిస్టులు మాత్రమే వాహనాలపై ప్రెస్ లోగో లేదా స్టిక్కర్ ఉపయోగించాలని తెలంగాణ సమాచార పౌరసంబంధాలశాఖ కీలకమెమో జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల సవరణలు (జివో 252) చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డి కి, పౌరసంబంధాల శాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై అధికారిక అక్రిడిటేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను ఉపయోగించాలని, నకిలీ ప్రెస్ స్టిక్కర్ల వాడకాన్ని అరికట్టేందుకు, పత్రికారంగానికి గౌరవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం అనుమతి లేకుండా ప్రెస్ స్టిక్కర్లు వాడితే వాహనాల జప్తు, చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా ఇలాంటి అనుమతులు లేకుండా తాము ప్రెస్ అని చెప్పుకుంటూ పిడిఎఫ్, యూట్యూబ్ వాళ్లు ఇదేపనిగా పెట్టుకొని అసలైన జర్నలిజాన్ని అబాసుపాలు చేస్తున్నానన్నారు. ప్రింట్ మీడియాకు ముప్పు కలగొద్దుఅని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. మండలంలో పిడిఎఫ్, యూటూబ్ల సంఖ్య రోజు రోజుకి పెరగడంతో అధికారులు పలు పార్టీల నాయకులు, తలలు పట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు అధికారులు అసలైన పాత్రికేయులు ఎవరో గుర్తించి, ప్రభుత్వం అందించిన అక్రిడేషన్ కార్డు కలిగి ఉన్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలని, వారి వాహనాలపైనే ప్రెస్ స్టిక్కర్ ఉండాలని, అక్రమంగా చేసుకున్న వాహనాలపై స్టిక్కర్లు వారం తర్వాత తొలగించుకోకపోతే వారి వాహనాలను సిజ్ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిర్ణయం నిజమైన జర్నలిస్టులకు రక్షణ కల్పించడంతో పాటు, మీడియా పేరుతో జరిగే అక్రమాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నాను

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**రఘునాథపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :**

నిరుపేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి అని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో రఘునాథపల్లి మండలానికి సంబందించిన 34మంది సీఎంసహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 40వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా రాంబాబు మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం నేరుగా లబ్ధిదారులకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని వెల్లడించారు. ప్రతీక్షణం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పాటుపడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జగదీష్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్లరవి, మండలనాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కడియంను విమర్శిస్తే ఖబడ్దార్..



**రఘునాథపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తే ఖబడ్దార్ డాక్టర్ తాటికొండ రాజయ్య అని జనగామ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిమీద అణుచిత వ్యాఖ్యలు చేస్తున్న రాజయ్య నిన్ను స్టేషన్‌ఘనపూర్ ప్రజలు రాజకీయంగా బొందబెట్టినా నీకు సిగ్గురావడం లేదా అన్నారు. కడియం శ్రీహరిని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. కడియం శ్రీహరి విమర్శించడం తగదన్నారు. మీకు ఎర్రబెల్లి, పల్లా, పోచంపల్లి లేనిది కనీసం ఒక మీటింగ్ పెట్టకూడా రాదని అలాంటి దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందనాననరు. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే టికెట్ కూడా రాకుండా చేసింది. రానున్న రోజుల్లో రాకుండా చేస్తున్నది ఈ ముగ్గురేనని అన్నారు. ఇంకో వ్యక్తిని బిజేపీ నుంచి తీసుకొని స్టేషన్‌ఘనపూర్ ఇంచార్జ్ ఇస్తున్నారని ఇది తెలుసుకో రాజయ్య అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ. 1400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తుంటే ఆయన మీద బురద చల్లుతున్నావ్ అని, ఇదివరకు ఉన్న ఎంపీ ఎన్నాడైనా నియోజకవర్గంలో ఎప్పుడైనా కనిపించాడా అని అన్నారు. ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీ గురించి కానీ కడియం శ్రీహరి గురించి గానీ మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యాక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సర్పంచులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



మున్సిపాలిటీ ఎన్నికలను సమర్థవంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎనినకల సంఘం కమిషనర్ రాణి కుముదిని మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా ఎన్నికలను నిర్వహించేందుకు పక్కా ప్రాణాళికలను సిద్ధం చేయాలని, ఎన్నికల సామాగ్రిని పరిశీలన అలాగే సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జడ్పీ సీఈవో మాధురిష, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ కమిషనర్లు మహేశ్వర్‌రెడ్డి, రాధాకృష్ణ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మేడారంకు బస్సు సర్వీసు ప్రారంభం



**రఘునాథపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :**

తెలంగాణ కుంభమేళగా జరిగే మేడారంకు మంగళవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో జనగామ డిపో మేనేజర్ స్వాతి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి బస్సు సర్వీసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భక్తుల చెంతకే బస్ సర్వీసులు నడుపుతున్నట్లు, భక్తులు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, కోళ్ల రవి గౌడ్, రవి, కుర్ర సురేందర్ గౌడ్, పర్శ సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## మన్‌సాన్‌పల్లి జాతరకు ఎమ్మెల్యేపల్లాకు ఆహ్వానం

**బచ్చన్నపేట, జనవరి 27 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలం మన్‌సాన్‌పల్లి గ్రామంలో చాలా సంవత్సరాలుగా కొలువైన సమ్మక్క సారలమ్మ మహాజాతర కు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కి గ్రామ బిఆర్ఎస్ నాయకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వారిని శాలువలతో సన్మానించారు. అమ్మవారి దర్శనానికి ఎమ్మెల్యేను రావలసిందిగా గ్రామస్తులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 29వ తేదీన అమ్మవారి దర్శనానికి వస్తానని, దర్శనానికి వచ్చిన ప్రజలకు ఏర్పాట్లలో ఎలాంటిలోటు లేకుండా చూసుకోవాలని, అమ్మవారి కృపతో అభివృద్ధికి సహకరిస్తానని హామీఇచ్చారు. కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శాకంపల్లి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పంజాల శ్రీధర్, ఉపసర్పంచ్ పండుగ శ్రీకాంత్, సీనియర్ నాయకులు గీస ప్రకాశం, కోటూరి రాజు, సూరంపల్లి శ్రీనివాస్, చొక్కం లింగం, తుప్పుడు కిషన్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రైతుల ధర్నా

**-నల్లగుంట మాటు గండి కొట్టిన వ్యక్తులను అరెస్టు చేయాలి**

**-ఎస్సై జోక్యంతో శాంతించిన అన్నదాతలు**

నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త

మండలంలోని రంగాయ చెరువు నుండి పంట కాలువల ద్వారా నల్లమటుకు వచ్చే సాగనీరును కొంతమంది వ్యక్తులు ఆ నల్ల మటుకు గండి కొట్టడంతో సాగు నీరంతా వృధాగా వెళ్లడాన్ని





వ్యతిరేకిస్తూ సుమారు 2553 ఎకరాల యాసంగి పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయకట్ట రైతులు సుమారు 300 మంది జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఆయకట్ట రైతుల కథనం ప్రకారం రంగయ్య చెరువులోకి వచ్చే గోదావరి జలాల పై ఆధారపడి యాసంగి సాగు చేసుకుంటున్నా రైతులకు నిరాశ మిగిలిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. రంగా చెరువు నుండి పంట కాలువల ద్వారా నల్ల మటుకు వచ్చే సాగునీరు తో రుద్రగూడెం మామిండ్ల వీరయ్య పల్లె శనిగరం నారక్కపేట, గుండ్లపహాడ్ గాంధీనగర్, పరిసర ప్రాంతాలలోని అన్నదాతలు యాసంగి సాగు చేస్తారు. ఈ నేపథ్యంలో గత రెండు సంవత్సరాలలో గుర్తుతెలియని వ్యక్తులు నల్ల గుంట మాటకు మూడు పర్యాయాలు గండి కొట్టారు. దీంతో సాగునీరంత ఈ ప్రాంతంలోని రైతులకు సాగుకు నీరందకుండా నర్సంపేట మండలం మాదన్నపేట చెరువులోకి వెళ్లి అక్కడి నుండి చెన్నారావుపేట మండలం వరకు వెళ్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు సంబంధిత శాఖ అధికారులతో పాటు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే నాధుడు కరువైయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లమాటు మత్తడిపోసిన నీటితో మాదన్నపేట చెరువును నింపుకొని ఆ చెరువు కింద ఉన్నటువంటి సాగుకు నీరు తీసుకువెళ్లాలి తప్ప ఇలా గండి కొట్టి మా పంటలను ఎండబెట్టడం సమంజసం కాదని రైతులు దుయ్యబట్టారు. గతంలో రెండు పర్యాయాలు రైతులు శ్రమదానంతో నల్లమాటు గండిని పూడ్చుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు సంవత్సరాల నుండి ఇలాంటి పరిస్థితి ఏర్పడడం లో ఆంతర్యం ఏమిటని రైతులు సూటి ప్రశ్న వేస్తున్నారు. దాదాపు రెండు గంటలపాటు జాతీయ రహదారిపై జరిగిన ధర్నా తో వాహనాల రాకపోకలు ఎక్కడికి అక్కడికి స్తంభించాయి. విషయం తెలుసుకున్న స్థానిక



ఎస్సై ఇది గోవర్ధన్ ధర్నా ప్రాంతానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చేస్తానని అన్నదాతలకు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నాని విరమించుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించి వెంటనే సుమారు వందేళ్ల ముందు నుండి పటిష్టంగా ఉన్న నల్ల మాటలు గండి కొట్టిన వ్యక్తులను కఠినంగా శిక్షించి తక్షణమే నల్లమాటను పటిష్టంగా నిర్మించాలని సమీప ఆయకట్ట రైతులు డిమాండ్ చేశారు.

# నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలు

నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త

నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని నల్లబెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాడె రవీందర్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన మూడు రోజుల క్రీడల్లో విజయతలైన విద్యార్థులకు మంగళవారం బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ దేశాభివృద్ధి పార్లమెంటులో లేదని పాఠశాల తరగతి గదిలో నిర్మాణం అయిందని ఆయన గుర్తు చేశారు. మనకు గణతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎంతో మంది అమరవీరులు వారి త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ స్వాతంత్ర భారత



ఆవరణలో పరిపాలన విధానం చట్టాల అమలు రాజకీయ ప్రాతినిధ్యం ఎన్నికల విధానం భారత దేశ సర్వ భామాధికారం సౌభ్రాతృత్వం లౌకిక విధానం సమానత్వం అనే భావనలతో 1950 జనవరి 26న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన అమలుపరచుకున్నాం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వకమైన రాజ్యాంగంగా పేరుగాంచిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు రాజ్యాంగంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండే విధంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన పెద్ద మహిపాల్ రెడ్డి అందించిన ఆర్థిక సాయంతో విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్థిక సహాయం అందించిన దాతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి శాశ్వత దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కనకం అనూష పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శోభారాణి ఘటిక రాంబాబు పురం బద్రీనాథ్ కందుల గోవర్ధన్ భూక్య రవి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో అధిక సంఖ్యలో చేరుతున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలోని 11వ వార్డు ముగ్ధంపురంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ కులస్తులకు అంబేద్కర్ భవనం నిర్మిస్తామని మాయ మాటలు చెప్పి ఎన్నో ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్పించుకున్నారే తప్ప, గత పది సంవత్సరాలుగా అంబేద్కర్ భవనము



నిర్మించలేదని మాట తప్పని మడమతిప్పని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాకు 10 లక్షల రూపాయలతో అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన చేసిన సందర్భంగా మేమందరం పార్టీలకు అతీతంగా, వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకులపల్లి శ్రీకాంత్, ఆకులపల్లి విజేందర్, హనుమకొండ రాజు, తడుగుల ప్రభాకర్, ఆకుల పెల్లి నాగరాజు, హనుమకొండ సాంబయ్య, హనుమకొండ మహేష్, ఆకులపల్లి రేవంత్ రెడ్డి, బరుపట్ల కట్ట స్వామి, బరుపట్ల దయాకర్, హనుమకొండ సతీష్, కొంకటి అనిల్, గడ్డం రాకేష్, ఆకులపల్లి వర్ధన్, ఆకులపల్లి సూరయ్య, ఆకులపల్లి కృష్ణ మరియు ఎస్సీ కాలనీ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనులను సద్వినియోగపరచుకోవాలి



నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సద్వినియోగపరచుకోవాలని ఉపాధి హామీ కూలీలకు నల్లబెల్లి సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ఉపాధి హామీ పనులను సర్పంచి తోపాటు ఉప సర్పంచ్ గుమ్మడి వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వలసలకు వెళ్లి కూలీ పనులను చేసుకునే తంతుకు స్వస్తి చెప్పేందుకే ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆమె గుర్తు చేశారు. ఈ పథకంతో కూలీలు ఎక్కడికి వలస వెళ్లకుండా తమ గ్రామంలోనే ఉపాధి హామీ పనులు చేసుకొనే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవికాలం ప్రారంభం నుండి 150 రోజుల వరకు ఈ ఉపాధి హామీ పనులు నిర్వహించబడతాయని ఆమె తెలిపారు ఈ పనులను కూలీలు సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామల లలితా రాజు, భూస రామ్మూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ బత్తిని మధు, స్థానికులు వెనకతాళ్ల రవి, మర్రి కుమారస్వామి, ఆకుల మధు, కులగాని రామారావు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన కస్తూరిబా బాలిక



నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలోని బాలిక రబ్బీ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ బాలికను పాఠశాల ప్రత్యేక అధికారి సునీత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల మహబూబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో అండర్ 19 రజ్జి క్రీడల్లో కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతి విద్య అభ్యసిస్తున్న బాలిక బానోతు అన్విత ఉమ్మడి వరంగల్ జిల్లా కెప్టెన్గా వ్యవహరించిందని ఆమె గుర్తు చేశారు. ఈ క్రీడల్లో రెండో స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికను సన్మానించడంతోపాటు అభినందించారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి సుజాత ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం సహాయం

నల్లబెల్లి, జనవరి 27, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ గజ్జి స్వప్న బావ గజ్జి యాకూబ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి స్థానిక సర్పంచ్ నాగలి జ్యోతి ప్రకాష్ తో పాటు ఉపసర్పంచ్ గుమ్మడి వేణు వార్డు సభ్యులు మంగళవారం ఒక క్వింటా బియ్యం సహాయం చేశారు. ముందుగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. వీరి వెంట వార్డు సభ్యులు పరికి రమకోర్నెల్, కనకం నవీన్, ముసుకే చైతన్య, భరత్ సామల లలిత రాజు, పెద్ద బోయిన రాజన్న, బూస రాజేశ్వరి లచ్చన్న, పిట్టల సంధ్యారాణి ప్రవీణ్, దండు పావని నరేష్ నాగెల్లి అనిల్ మాసంపల్లి అఖిల్, మామిడి వేణు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మేడారం జాతర కు వెళ్లే బస్సు**

**సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే**

చిట్యాల, జనవరి 27 ప్రభాతవార్త: ఆర్టీసీ బస్ సర్వీసుల్లోనే సురక్షిత ప్రయాణమని , ఆర్టీసీ బస్ సర్వీసులను ప్రయాణికులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసు సెంటర్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జాతరకు వెళ్లే బస్సు సర్వీసును రూబెన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కోసం ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిందని గుర్తు చేశారు. జాతరకు వెళ్లే భక్తులు, ప్రయాణికుల కోసం ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. డిసెంబర్ 7న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు



ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. మహా జాతరకు వెళ్లే మహిళా భక్తులకు ఈ సౌకర్యం వర్తిస్తుందని చెప్పారు. భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా, ఆర్టీసీ బస్సు సర్వీసులలో వెళ్లి అమ్మవార్లను దర్శించుకోవాలని సూచించారు. పారిశ్రామికంగా, వ్యాపార పరంగా టేకుమట్ల మండలం చరిత్ర పుటల్లోకి ఎక్కిందని, టేకుమట్ల మండలం నుండి కరీంనగర్, హుజురాబాద్ , హుస్నాబాద్ నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో ప్రయాణం కొనసాగిచ్చే వీలుందని, టేకుమట్ల లో ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని పరకాల ఆర్టీసీ మేనేజర్ జి రాంప్రసాద్ ను ఆదేశించారు. అలాగే దశాబ్దాల కాలంగా మండలంలోని వెంచరామి గ్రామ శివారు లో జరిగే పూరే దు గుట్ట సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు లక్షలాదిగా తరలివస్తున్న నేపథ్యంలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, జాతరకు వెళ్లే భక్తుల కోసం టేకుమట్ల, చిట్యాల మండలం గిద్ద ముత్తారం, నైన్ పాక గ్రామాలలో ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మేడారం మహా జాతరకు వెళ్లి తెలంగాణ ప్రాంత ప్రజలు తమ మొక్కలు సమర్పించుకొని, సురక్షితంగా ఇళ్లకు చేరాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,ఆర్టీసీ డిపో మేనేజర్ రాంప్రసాద్ , సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య , ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య,టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మాజీ ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, డెప్యూటీ అనిల్, నవాబుపేట మాజీ సర్పంచ్ కొసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి,జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, క్యాతం మార్కండేయ, ఎండి రాజ్ మహమ్మద్, చిలుముల రాజమౌళి, సర్పంచులు కో దారి అశోక్, నవాబుపేట సర్పంచ్ పర్లపల్లి రవి, చల్లగరిగా సర్పంచ్ జంపయ్య, నైన్ పాక సర్పంచ్ నక్క భాస్కర్, నాయకులు చిలుకల సదానందం , కట్టుకూరి సుమన్, వార్డు సభ్యులు తౌటం నవీన్, శనిగరపు మొగిలి, కండక్టర్లు నందకుమార్, శ్రీనివాస్, నరసింహా రాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడతా

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా టీఎన్జీఓ డైరీ 2026 ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

భూపాలపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ !! టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బూరుగు రవి కుమార్ ఆధ్వర్యములో మంగళవారం రోజున జిల్లా ఐ డి ఓ సి కార్యాలయములో టీఎన్జీవో డైరీ 2026 ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గౌరవనీయులు రాహుల్ శర్మ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడుతానని మరియు టీఎన్జీవో మీటింగ్ హాల్ నిర్మాణానికి ఆర్థిక సహాయము చేస్తానని హామీ ఇవ్వడము జరిగినది. ఈ సమావేశంకు జిల్లా కార్యదర్శి ఏ. దశరథ రామ రావు, కేంద్ర సంఘ ఉపాధ్యక్షకార్యదర్శి షఫీ అహ్మద్, గ్యానేశ్వర్ సింగ్, అసోసియేట్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కోశాధికారి అన్వార్ బైగ్, మరియు జిల్లా బాధ్యులు వంశీ కృష్ణ, మురళీధర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీదేవి, జామలు ద్దీన్, స్వప్న, సాంబాశివా రావు, అరుణ్, రేణుక, రెవిన్యూ పక్షాన ఆసిఫ్, అబ్బాస్, అఫ్రూస్, అనురాధ, నర్సింగ్ ఆఫీసర్స్ పక్షాన జస్సు కుమార్, రాణి, రాజు, సురేష్, శ్యామల, స్వర్ణ, అనురాధ, మెడికల్ పక్షాన దినేష్, రవీందర్ రెడ్డి, విజయ, సమిత, శ్రీధర్ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

# మినీ మేడారం పైన యంపిడిఓ కార్యాలయములో ప్రత్యేక సమావేశం

మొగుళ్లపల్లి, జనవరి 27, ప్రభాత వార్త:



మండలం లోని మొగుళ్లపల్లి ములకలపల్లి గ్రామాల మధ్య ఈ నెల 28 నుండి జరిగే మినీ మేడారం జాతర పైన అధికారులతో యంపిడిఓ కార్యాలయాములో జి సురేందర్ తహసిల్దార్ జాలి సునీతా ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసారు.జాతర కు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు తగు సూచనలను జారి చేశారు. ఈ క్యార్యక్రమములో యంపిఓ సుభాష్ చంద్ర బాస్,ఎసై బి.అశోక్,పంచాయతి కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు,జాతర కమిటి అధ్యక్షులు మరియు జాతర ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్లు గ్రామ అభివృద్ధికి సహకరించండి

**ఎమ్మెల్యే గండ్రకు వినతి పత్రం సమర్పిస్తున్న**

**సర్పంచ్ ఎలిగేటి తిరుపతి**

మొగుళ్లపల్లి, జనవరి 27, ప్రభాత వార్త:



మండలంలోని పోతుగల్లు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సైడ్ డ్రైనేజీలకు నిధులను మంజూరు చేయాలని పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి మంగళవారం భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోతుగల్లు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చినట్లు సర్పంచ్ తిరుపతి తెలిపారు. ఆయన వెంట పోతుగల్ గ్రామ ఉపసర్పంచ్ రేణికుంట్ల రవి తదితరులున్నారు.

# 306 ఐపీసీ కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

మొగుళ్లపల్లి, జనవరి 27, ప్రభాత వార్త: మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెం. 117/2019, సెక్షన్ 306 ఐపీసీ కేసులో అసిస్టెంట్ సెషన్స్ కోర్టు, జయశంకర్ భూపాలపల్లి 27012026 న తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితుడైన గడ్డం ఐలయ్య ఎర్ర కొమురయ్య, వయస్సు 40 సంవత్సరాలు, కులం యాదవ, వృత్తి వ్యవసాయం, నివాసం పర్లపల్లి గ్రామం, మొగుళ్లపల్లి మండలం ఇతనికి రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000/ జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ప్రకటించింది (సెక్షన్ 235(2) సిఆర్.పి.సి.).ఈ కేసును అప్పటి మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.గా విధులు నిర్వహించిన పి. మహేందర్ కుమార్ దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు డ్యూటీ అధికారిగా శ్వేత డబ్ల్యూ., పీసీ నెం. 4538, గణపూర్ పోలీస్ స్టేషన్ (సీడీఓ – సబ్ కోర్టు) విధులు నిర్వహించారు.నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ హెచ్చరించారు .

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

భూపాలపల్లి, జనవరి 27, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 116 మున్సిపాలిటిలతో పాటు 07 కార్పొరేషన్‌లకు ఎన్నికలను నిర్వహించటం కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్‌ల స్వీకరణ, 31న స్క్రూటినీ, ఫిబ్రవరి 3న నామినేషన్‌ల ఉపసంహరణ, 11న పోలింగ్, 13న ఫలితాలను విడుదల చేస్తామని ఎన్నికల కమీషన్ ప్రకటన విడుదల చేసింది. కాగా భూపాలపల్లి మున్సిపాలిటిలో 30 వార్డులలో 57138 మంది ఓటర్లు ఉండగా అందులో 4464 మంది ఎస్టీ, 11966 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నారు. కాగా ఇప్పటికే 30 వార్డులలో రిజర్వేషన్లు ప్రకటించగా భూపాలపల్లి మున్సిపాలిటిని బీసీ జనరల్‌గా కేటాయించారు.

# సింగరేణి కార్మికులకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త...?

భూపాలపల్లి, జనవరి27, ప్రభాతవార్త సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రకటన చేయనుందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ వెల్లడించారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గతంలో ఉప ముఖ్యమంత్రి, బొగ్గు గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, తెలంగాణ ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం సమర్పించటం జరిగిందన్నారు. పెర్క్స్‌పై విధిస్తున్న ఆదాయపు పన్ను మాఫీ, సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు, మెడికల్ బోర్డు పునరుద్దరణ, మారు పేర్లమార్పు సంబంధిత పెండింగ్ సమస్యల పరిష్కారంపై త్వరలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటన విడుదల చేయనుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపనుందని జనక్‌ప్రసాద్ వెల్లడించారు.

# రాఘవ రెడ్డి పేట సర్పంచ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ.

టేకుమట్ల జనవరి 27 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామ సర్పంచ్ వంగ మమత, శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే చిత్రాలతో రూపొందించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. మంగళవారం రాఘవ రెడ్డి పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్గం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వంగ మమత, శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రతిభంబించే క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా రూపొందించిన క్యాలెండర్ను తయారు చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల కు అవసరమైన ప్రోత్సాహాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవ రెడ్డి పేట గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, గ్రామ ఉపసర్పంచ్ గుమ్మడి నిర్మల, జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, సాయిరాం గ్రామైక్య అధ్యక్షురాలు దుగ్యాల లక్ష్మి, ఉపాధ్యాయులు బిజిగిరి హరికృష్ణ, అంగన్వాడి టీచర్స్ వంగ వనమాల, కొండ్ర నిర్మల, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు వనరగొండ లక్ష్మణ్, చిలుక మల్లయ్య, వార్డ్ సభ్యులు వంగ సాంబయ్య, వడ్లకొండ సుజాత, కొండ్ర సునీత, మావర్ల రవీందర్, ఎడ్ల అరుణ, తక్కల్లపల్లి సుజాత, సోమ తిరుపతి, నరేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ కుమారుడి అంత్యక్రియల్లో పాడే మోసిన

## -కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్‌నాయక్

**బయ్యారం,జనవరి27,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు కళ్యాణ్ కాలేయ సంబంధిత వ్యాధి రావడంతో హైద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. వారం రోజులుగా చికిత్స తీసుకుంటుడుగా పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందారు. మృతదేహాన్ని కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ మంగళవారం సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అన్నపూర్ణను వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మృతుడు కళ్యాణ్ పాడేమోసి కడసారి వీడ్కోలు పలికారు. ఒక్కగానొక్క కుమారుడు మరణించడంతో అన్నపూర్ణ కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతం అయ్యారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో

## -ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

## -ప్రిన్సిపల్ రమేష్‌కుమార్

**మహబూబాబాద్ టౌన్,జనవరి27,ప్రభాతవార్త:**



ఏకవల్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ గూడూరులో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ రమేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఎస్సీకి అనుబంధంగా ఉన్న స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు షెడ్యుల్డ్ తెగల (ఎస్టీ) వర్గానికి చెందిన ఐదవ తరగతి చదువుతున్న అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు 31మార్చి2013 నుండి 31మార్చి2016మద్య జన్మించి ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో 2లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో 1.50లక్షలకు మించకూడదన్నారు. 20ఫిబ్రవరి2026తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరవ తరగతిలో 60సీట్లకు గాను 30సీట్లు బాలురకు, 30సీట్లు బాలికలకు కేటాయించబడుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్

**బయ్యారం,జనవరి27,ప్రభాతవార్త:**

బయ్యారం పోలీస్ స్టేషన్‌లో బ్లూకోట్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పెండెకట్ల కోటేశ్వరరావు ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రం అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పెండెకట్ల కోటేశ్వర రావు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ శబరీష్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకున్నట్లు తెలిపారు. ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న కానిస్టేబుల్ తనకు డ్యూటీలో సహకరించిన అధికారులకు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# అంగన్వాడి టీచర్స్,ఆయాలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి27,ప్రభాతవార్త:**



అంగన్వాడిలో పదవీ విరమణ పొందిన టీచర్స్, ఆయాలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వాలని అనుబంధ సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి కోరారు. మంగళవారం అంగన్వాడి టీచర్‌లతో కలసి జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పడి 43సంవత్సరాలు గడిచినా చాలీచాలని వేతనాలతో ఎన్నో సేవలందిస్తున్న టీచర్‌లు, ఆయాలు 2024 నుండి ఇప్పటి వరకు 163మంది పదవీ విరమణ పొందారన్నారు. పదవీ విమరణ పొంది రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు వారికి ప్రభుత్వం హామి ఇచ్చిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పెన్షన్ కూడా ఇవ్వకపోవడంతో వృద్ధాప్యంతో ఏ పని చేసుకోలేక బెనిఫిట్స్ రాక రోడ్డుమీద పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని లేనియెడల కార్మికులంతా ఏకమై పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందు, నాయకురాలు సులోచన, ముత్తమ్మ, నాగమ్మ, రామక్క, లక్ష్మి, నరసమ్మ, సుగుణమ్మ, సోరా, భద్రమ్మ, మాలి, సాయమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**గార్ల,జనవరి27,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం జిఆర్ఎంజి బిల్లును ఉపసంహరించుకొని ఉపాధిహామి చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, సిపిఎం మండల నాయకురాలు మల్లెల నాగమణిలు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామ సభలో సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలతో కలసి సంబందిత వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి లలిత, సర్పంచ్ వీరన్నలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో డిజిటల్ హాజరును తప్పనిసరి చేయడం వలన పని నష్టం, వారి హక్కులు తిరస్కరించడం వంటి అనేక ఇబ్బందులు కార్మికులకు తలెత్తి నిధులను అందజేసే విధానంలో ప్రతిపాదిత మార్పును తీసుకరావడం ప్రధానంగా ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోండల్‌రావు, వారునడ సభ్యులు సీతారాం, ఝాన్సీ, నర్సింహనాయక్, బిక్షపతి, నాయకులు పద్మ, బాల, వీరభద్రం, కొండయ్య, ఉపాధి కూలీలు వెంకన్న, అలివేలు, భాగ్యమ్మ, నారాయణ, వెంకన్న, లాల్‌సింగ్, సతీష్, బిక్షం, పుల్లయ్య, భద్రు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**గార్ల,జనవరి27,ప్రభాతవార్త:**

మండలంలోని చిన్నబంజర పంచాయతీ తుమ్మల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న వారిపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసి డివిజన్ నాయకులు ఇర్రి రవి మంగళవారం ఎంపిడివో మంగమ్మకు, తహశీల్దారు శారధలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేస్తూ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**




తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌ను మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విడుదల చేశారు. గత కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న ఉత్కంఠకు మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌తో తెరపడింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటిల్లో ఈ నెల 28 నుండి 30వరకు వరకు ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగనుంది. మహబూబాబాద్‌లో 36వార్డులు, డోర్నకల్‌లో 15, కేసముద్రంలో 16, మరిపెడ 15, తొర్రూరులో 16వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నెల 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1న నామినేషన్‌ల తిరస్కరణపై అప్పీల్ చేసుకోవడానికి సాయంత్రం 5గంటల వరకు అవకాశం, 2వ తేదీన అప్పీళ్ల పరిష్కరణ సాయంత్రం 5గంటల వరకు, 3వ తేదీన నామినేషనల ఉపసంహరణ మధ్యాహ్నం 3గంటల వరకు, అదే రోజు 3గంటల తర్వాత అభ్యర్థుల తుది జాబిత ప్రకటించనున్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగనుంది. 12వ తేదీన రీపోలింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు జరిపి అదేరోజు ఫలితాలు తెలుపనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# సీనియర్ పాత్రికేయులు మృతి

**మొగుళ్లపల్లి, జనవరి 27, ప్రభాత వార్త:**



మండల కేంద్రనికి చెందిన గోగుల జగదేశ్వర్(70) గత 20 సంవత్సరాలుగా పలు పత్రికలో సేవలందిచాడు.గత రెండు సంవత్సరల నుండి అనారోగ్యంతో బాదపడుతూ నేడు ఈ రోజు మృతి చెందాడు.ఇతని మృతి పట్ల పలువు సంతాపం తెలిపారు.

# నవాబుపేటకు బస్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలి

## బిజెపి సీనియర్ నాయకుడు నరసయ్య

**చిట్యాల, జనవరి 27 ప్రభాతవార్త :**



మండలంలోని నవాబుపేట గ్రామానికి ఆర్టీసీ బస్ సర్వీస్ సేవలను పునరుద్ధరించాలని బిజెపి సీనియర్ నాయకుడు చెక్క నరసయ్య, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకుడు సర్వ శరత్ లు కోరారు. ఈ మేరకు మంగళవారంపరకాల బస్ డిపో మేనేజర్ రామ్ ప్రసాద్ ని కలిసిన వినతి పత్రాన్ని అందజేశారు.గతంలో మొగుళ్లపల్లి , నవాబుపేట మీదుగా టేకుమట్ల వరకు బస్ మడిచేదని తెలిపారు. రోడ్డు బాగాలేక గత రెండు ఏళ్లుగా రద్దయినట్లు చెప్పారు. ప్రస్తుతం టేకుమట్ల వరకు నూతన రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు . ప్రయాణికుల సౌకర్యార్థం రద్దయిన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరారు.

# వైస్ ఛాన్సర్ బెస్ట్ పేపర్ అవార్డు గ్రహీతకు సన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బెస్ట్ రీసెర్చ్ పేపర్ విభాగంలో వైస్ ఛాన్సర్ అవార్డు అందుకున్న పార్ట్ టైం అధ్యాపకుడు డా. పోరిక మహేందర్‌కు బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్లో కేయు పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాస్త్రి డాక్టర్ తిరునాహరి శేషు, డాక్టర్ సోల్తి కిరణ్, డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డా.సుమంత్, డా.మోహన్, డా.ఫణిందర్, డా.ప్రగతి, డా.సాహితి, డా.శ్యాంసుందర్ చారి, డా.సాయి, డా.రజినీకాంత్, డా.బాలకృష్ణ, డా.రవీందర్, డా.సుధాకర్, డా.నివాస్, జ్యోత్స్న పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

**తొర్రూరు జనవరి 27 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాం మోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా మున్సిపాలిటీ లో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆ పార్టీలకు ఓట్లు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. సోమవారం రోజున ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రులను తీసుకొచ్చి ఆగమేఘాల మీద రెడీమేడ్ శిలాఫలకాలను, ఏర్పాటుచేసి శంకుస్థాపనలు చేయించిందని విమర్శించారు ,ఇది కేవలం మున్సిపాలిటీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఆరాటం తప్ప చిత్తశుద్ధి లేదని, నిజంగా తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తే మంచిదని హితవు పలికారు,గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై బీజేపీ ఛార్జిషీటును విడుదల చేశారు.తొర్రూరులో మినీ ట్యాంక్ బండ్,సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్,సబ్ ట్రెజరీ ఆఫీసు,ఫైర్ స్టేషన్,మినీ స్టేడియం,సెంట్రల్ లైటింగ్ పొడిగింపు, అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ వంటి వాటిపై ఎమ్మెల్యే చేతగానితనాన్ని ప్రజల్లో ఎండగడుతామని, ఈఎన్నికల్లో తొర్రూరు పట్టణంలోని 16వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తామని,ఏ పార్టీ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని రాష్ట్ర పార్టీ సూచనల మేరకు నడుచుకుంటామని తెలిపారు.ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి,కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్,మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్,జిల్లా నాయకులు సిహెచ్.విజయ్ కుమార్,జలగం రవి,గంధం రాజు,గట్ల భరత్, నూకల నవీన్,శీలం శ్రీనాథ్,తూర్పాటి సాయి ముకేష్,నర్కుటీ ఛలపతి రాజ్,కాసోజు శ్రీనివాస్ చారి, తూర్పాటి మెండీస్,ధరావత్ తేజస్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పశు పోషణలో పౌష్టికాహారం పరిశుభ్రతే ముఖ్యం

**జిల్లా పశువైద్యాధికారి కిరణ్ కుమార్**

నర్సింహులపేట,జనవరి27 ప్రభాతవార్త



పాడి అభివృద్ధిలో పశువులు క్రమం తప్పకుండా చూడి కట్టడం అత్యంత ప్రధానమైన అంశమని,మూగజీవాలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి పశుపోషకులు టీకాలు వేయించుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ సూచించారు.మంగళవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో పశువుల ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.పాడిపశువులకి చూడి పరీక్షలు,కట్టని పశువులకు చికిత్స చేయడం మరియు పెంపుడు కుక్కలకి రాబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుప్పాల రవీందర్,డాక్టర్ సౌమ్య చందర్,డాక్టర్ వినోద్,గోపాలమిత్ర, సూపర్వైజర్ అనిల్,అంజాత్,యాకుబ్ పాషా,రాజు,పవన్ తదితరులు ఉన్నారు.

## ముస్తాబైన పూరేడు గుట్ట సమ్మక్క సారలమ్మ జాతర

**నేడు సారాలమ్మ రాక.....**

**ఏటా లక్షమందికి పైగా హాజరవుతున్న భక్తులు.**

చిట్యాల, జనవరి 27 ప్రభాతవార్త:



మండలంలోని వెంచరామి, కాల్వపల్లి గ్రామాల మధ్య మానేరు వాగు సమీపంలో ని అటవీ ప్రాంతంలో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ పూరేడు గుట్ట జాతర అన్ని అంగులతో పూర్తి అయింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ల ఆధ్వర్యంలో జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. పనుల విషయంలో కొంత ఆలస్యం అయినప్పటికీ జాతర నాటికి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేశారు. బుధవారం జాతర ప్రారంభం సందర్భంగా సారాలమ్మ తొలుత కొలువుతీరనున్నారు. ఇందుకోసం గిరిజనులు, ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు , ఎండోమెంట్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. రోడ్డు సౌకర్యం , తాగునీటి ఎద్దడి నివారణ కోసం ట్యాంకులో ఏర్పాటు, సంపులు ఏర్పాటు చేశారు. జాతర కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూరేడు గుట్ట జాతరలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సుమారు లక్షకు పైగా భక్తులు ప్రతి ఏటా అమ్మవార్లను దర్శించుకోవడం విశేషం. అయితే జాతరకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రాంప్రసాద్ ను భక్తులకు ప్రయాణ సౌకర్యార్థం పూరేడు గుట్ట జాతరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. మునుపెన్నడు లేని విధంగా పూరేడు గుట్ట జాతరలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ అధికారి రత్నం శ్రీనాధ్‌కు ఘన సన్మానం

భూపాలపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా కేటికప 8వ గని అడిషినల్ మేనేజర్ రత్నం శ్రీనాధ్ ఎంపికయ్యారు. సోమవారం జరిగిన గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో సింగరేణి సంస్థ సీఎండీ క్రిష్ణభాస్కర్ ఉత్తమ అధికారి అవార్డును ప్రధానం చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్‌లు ఉత్తమ అధికారిగా ఎంపికైన రత్నం శ్రీనాధ్‌ను అభినందించారు. విధుల పట్ల నైపుణ్యం ప్రదర్శించి, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సమర్ధతతో నిర్వహించి కంపనీ ఉత్పత్తి ఉత్పాదకతల విషయంలో గణనీయ ప్రగతి సాధించుటకు విశేషంగా కృషి చేసినందున భూపాలపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపిక కావటం జరిగింది. గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో సన్మానం అందుకున్న సందర్భంగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజీఎం కవీంద్ర, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ క్రిష్ణప్రసాద్, అధికారుల సంఘం భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు నజీర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పి.వెంకన్న

కాజిపేట్ జనవరి27(ప్రభాతవార్త)




సజీవంగా రండి ప్రచారంలో భాగంగా, 10వరోజు (ఎం.ఆర్.వి.ఎం.ఏ/ఎస్.ఇ.ఆర్.పి/ఎస్ హెచ్.జి గ్రూవులు, కాజిపేట), కాజిపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,పి.వెంకన్న, ట్రాఫిక్ సిబ్బందితో కాజిపేట ఎల్ !! ఓ సిబ్బంది, కాజిపేటలోని ఎం.ఈ.పి.ఎం.ఏ లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,పి.వెంకమ్మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ప్రతి పౌరుడూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా జాగ్రత్తలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రభావాలు మొదలైన వాటిని వివరించారు. రోడ్డు,ప్రమాదాలను,నివారించడానికి ముఖ్యమైన రోడ్డు భద్రతా చర్యలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.

## లయన్స్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ఇనుగుర్తి, జనవరి 27, ప్రభాతవార్త

అయ్యగారిపల్లి గ్రామంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం అధ్యక్షుడు మామిడి అశోక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు, శుక్లాల (క్యాటరాక్ట్) ఆపరేషన్ శిబిరం, అలాగే ఉచిత బీపీ–షుగర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లయన్స్ క్లబ్ రీజియన్ అడ్వైజర్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి పాల్గొని, కేసముద్రం లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ శిబిరంలో 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా 16 ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి ఉచిత రవాణా సౌకర్యంతో సహా కంటి శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి రాపోలు శ్రీనివాస్‌తో పాటు, లయన్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ (సుబేదారి, హన్మకొండ) ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు గోపు రవీందర్ రెడ్డి, రాజమల్లయ్య పాల్గొన్నారు. అలాగే తొర్రూరు లయన్స్ క్లబ్ నుంచి జాయింట్ సెక్రటరీ ఎం.రవీందర్ రెడ్డి, కోశాధికారి వి. శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బొనగిరి శంకర్, ఆర్.సి (ప్రాంతీయ చైర్‌పర్సన్) దామెర సరేష్ హాజరయ్యారు. శిబిరంలో..గ్రామ సర్పంచ్ మలిశెట్టి శోభన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం చార్టర్ ప్రెసిడెంట్ కటకం చంద్రశేఖర్‌తో పాటు, సభ్యులు, పీజెడ్‌సీ వై.శ్రీరాములు, బోగోజు నాగేశ్వరాచారి, పరాంకుశం శ్రీహరి, చింతా కరుణాకర్, మదిపెద్ది వెంకటేష్, మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మామిడి జనార్ధన్, బి.సూర్య, బొల్లు సంపత్, ఎం.మహేష్, జి.శ్రీకాంత్, కె.వెంకన్న, టి.దేవేందర్, జి.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# వనదేవతల జాతరకు వేళాయె

## మహాజాతరకు వట్టెవాగు సిద్ధం
## నేడు గద్దెలకు రానున్న దేవతలు
## అభివృద్ధి పనులతో కొత్త కళ

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**





వనదేవతల మహాజాతరకు మండలంలోని వట్టెవాగు ప్రాంగణం సిద్ధమైంది. ఈనెల 28 నుండి నాలుగు రోజుల పాటు జరగనున్న మహాజాతరతో మచ్చర్ల అడవుల్లో జన సందడి నెలకొననుంది. వివిధ ప్రాంతాల నుండి తల్లుల దర్శనం కొరకు పెద్దెత్తున తరలి రానున్న భక్తులకు అసౌకర్యాలు తలెత్తకుండా నిర్వహణ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సహజ సిద్ధమైన అడువుల్లోని వెదురు వనం నీడల మధ్య ఆహ్లాదాన్ని పంచే పచ్చని వాతావరణం భక్తులకు స్వాగతం పలకనుంది. పక్కనే పారే వట్టెవాగు మేడారంలోని జంపన్నవాగుకు ప్రతిరూపంగా నిలుస్తుంది. మొత్తంగా వట్టెవాగు జాతర భక్తులకు మరో మేడారంగా వనదేవతల దీవెనలను అందివ్వనుంది. జాతర ప్రారంభమైన రెండు దశాబ్దాల తర్వాత ప్రభుత్వ సహకారం అందుకునే అవకాశం జాతర కమిటీకి దక్కింది. ఇటీవలే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాగా ఉన్న కొద్ది పాటి సమయంలోనే ఆ పనులను పూర్తి చేసి జాతర నిర్వహణకు ఆటంకం లేకుండా చేసారు. ప్రాంగణంలో జరిగిన అభివృద్ధి పనులు జాతరకు కొత్త కళను తెచ్చి పెట్టాయి. ఈనెల 28 నుండి మహాజాతరకు శ్రీకారం చుడుతున్న క్రమంలో మంగళవారం నాటికే చాలా వరకు ప్రాంగణంలో దుకాణాలు ఏర్పాటయ్యాయి. గద్దెల ప్రాంతాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరలో సాంప్రదాయ పూజా కార్యక్రమాలకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసుకునే దిశగా నిర్వాహకులు బిజీగా మారిపోయారు.

**జాతర జరిగేది ఇలా:**

మేడారంలో ప్రతి రెండు సంవత్సరాలకొకసారి జరిగే సమ్మక్క, సారాలమ్మ దేవతల మహాజాతరకు అనుగుణంగా మండలంలోని వట్టెవాగు వద్ద కూడా వనదేవతల మహాజాతర నిర్వహిస్తారు. మహబూబాబాద్-గూడూరు మధ్య జాతీయ రహదారి పక్కనే నిర్వహించే ఈ జాతర సమయంలో వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా మేడారం జాతరకు అనుగుణంగా ఈనెల 28 నుండి 31 వరకు వట్టెవాగు మహాజాతర జరుగుతుంది. ఈనెల 28న మొదిటి రోజు మండలంలోని మట్టెవాడ నుండి సారాలమ్మతల్లి, జగన్నాయకులగూడెం నుండి పగిడిద్దరాజు, కొమురంభీం నుండి గోవిందరాజులు, కొత్తగూడ మండలం గోపాలపురం నుండి నాగులమ్మ, బయ్యారం మండలం గోరిమిల్ల నుండి జంపన దేవతలను ఆదివాసీ సాంప్రదాయ రీతిలో పూజారులు, వడ్డెలు గద్దెలకు తరలిస్తారు. ఆ తెల్లవారి 29న జాతరకు తూర్పు దిక్కున ఉన్న సూర్యుని గుట్ట నుండి సమ్మక్క తల్లిని కుంకుమ భరిణె రూపంలో గెద్దెకు తరలిస్తారు. మరుసటి రోజు 30న పూర్తి స్థాయిలో గద్దెలపై కొలువుతీరి ఉన్న దేవతలను భక్తులు దర్శించుకుంటారు. బంగారం (బెల్లం), టెంకాయలు, కోళ్ళు, మేకలు దేవతలకు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. సర్వ దర్శనం తర్వాత ఈనెల 31న దేవతలను యధాస్థానాలకు తరలిస్తారు. ఈ వేడుక మొత్తాన్ని పెనక, దారం, సిద్ధబోయిన, తుర్స, సనప వంశీయులైన 80 మంది వడ్డెలు, పూజారులు ఆదివాసీ సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తారు. జాతర నిర్వహణకు జాతర కమిటీ అధ్యక్షుడు కారం లక్ష్మయ్య, పూజారుల కమిటీ అధ్యక్షుడు దారం సిద్దుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.

**అభివృద్ధి పనులతో కొత్త కళ:**

వట్టెవాగు వద్ద ఈ సంవత్సరం ప్రభుత్వ పరంగా చేపట్టిన అభివృద్ధి పనులతో జాతర ప్రాంగణం కొత్త కళను సంతరించుకుంది. జాతర కమిటీల అనేక విజ్ఞప్తుల నేపథ్యంలో ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, మంత్రి సీతక్క చొరవతో జాతర అభివృద్ధికి లైన్ క్లియరైంది. ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కొరకు అవసరమైన పనులు చేపట్టేందుకు, గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి పరచేందుకు రూ.39.40 లక్షల నిధులు మంజూరు చేసారు. దీంతో భక్తుల వసతి కోసం రెండు రేకుల షెడ్లు నిర్మించి మంచినీటి ట్యాంకులు, పైపులైన్ నిర్మాణం, నల్లాల ఏర్పాటు, మూత్రశాలలు, మరుగుదొడ్ల ఏర్పాట్లు చేసారు. అదేవిధంగా గద్దెల చుట్టూ ఇనుప గ్రిల్స్ వేయడంతో పాటు, క్యూలైన్‌ను కూడా నిర్మించారు. గద్దెల వద్ద కూడా కొత్తగా కొన్ని పనులు చేపట్టి రంగులు వేయడంతో ప్రాంగణమంతా అందంగా మారి భక్తులకు కనువిందు చేసేలా తయారయింది. అటవీశాఖ ఆంక్షల నేపథ్యంలో సిసి రోడ్ల నిర్మాణాలు, విద్యుత్ లైన్ ఏర్పాటు మాత్రం జరగలేదు.




# మొదటి రోజున 490 భక్తులను మేడారం తరలించిన ఆర్టీసీ

**కొత్తగూడ జనవరి 27 ప్రభాత వార్త :**

మేడారం జాతరకు కొత్తగూడ మరియు గంగారం మండలాల 490 మంది భక్తులను కరుణించినట్లు నర్సంపేట ఆర్టిసి మేడారం స్పెషల్ బస్సు ల ఇంచార్జ్ ఓరుగంటి కొమ్మాలు తెలిపారు. బుధవారం సారక్క గద్దకి వస్తున్న సందర్భంలో భక్తులు ముందస్తుగానే ఆర్టీసీ బస్సులో అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నారు. ఆర్టీసీ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులను తరలిస్తున్నామని వారు తెలిపారు.

# గ్రంథాలయానికి పుస్తకాల బహుకరను

**గంగారం జనవరి 27 ప్రభాత వార్త :**



మండల కేంద్రంలో యువ సర్పంచ్ జజ్జరి రాము ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి కొత్తగూడ మండలానికి చెందిన ఎంఈఓ గుమ్మడి లక్ష్మీ మ్రనారాయణ వన ప్రేమి డాక్టర్ పుల్సాం సాంబయ్య లు సొంత ఖర్చులతో పుస్తకాలను గ్రంధాలయానికి బహుకరించారు ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీ మ్రనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు కావున ప్రతి ఒక్కరూ పుస్తక పఠనమును మార్చుకోవాలని లైబ్రరీకి రావడం ఒక మంచి అలవాటుగా మార్చుకొని జ్ఞానాన్ని సమూపార్జీ చుకోవాలని అన్నారు ఈ సందర్భంగా గ్రంథాలయ ఫౌండర్ విద్యావంతుడు జజ్జరి రామును అభినందించారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ప్రధానోపాధ్యాయులు కల్తీ కాంతారావు కుటిశాల మట్ట సర్పంచ్ బచ్చర లక్ష మ్రణరావు ఉపాధ్యాయులు చింత శ్రీనివాస్ జజ్జరి వెంకటేశ్వర్లు కుంజా మహేందర్ మూడీగా రమేష్ మల్కం శ్రీ కల ఝాన్సీ యూత్ అధ్యక్షులు పవన్ కుమార్ రాజు వసంతరావు తదితరులు పాల్గొన్నారు

# జాతరను సందర్శించిన డీఎస్పీ

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**



మండలంలో ని వట్టెవాగు సమ్మక్క సారాలమ్మ జాతర ప్రాంగణాన్ని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు మం గళవారంసాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా వన దేవ తలను దర్శించుకొని మొ క్కుకున్నారు. జాతర నిర్వాహకులతో మాట్లాడి జాతరకు హాజరయ్యే భక్తుల సంఖ్య, సౌకర్యాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. జాతర ప్రాంగణం హైవేపై ఉన్నందువల్ల అవసరమైన ట్రాఫిక్ జాగ్రత్తలు తీసుకోవాలని, వాలంటీర్ల సహకారం తీసుకోవాలని పోలీసులకు సూచించారు. అవగాహన కలిగించే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఎస్పీ వెంట ఎస్సై గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా చెత్తకుండీల ఏర్పాటు

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలో ఈనెల 28 నుండి జరగనున్న వట్టెవాగు మహాజాతర ప్రాంగణంలో నేలవంచ గ్రామానికి చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చెత్త కుండీలను ఏర్పాటు చేసారు. అటవీ ప్రాంతంలో ఉన్న జాతర ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ, వ్యర్థాలను అస్తవ్యస్తంగా పడవేయడం వల్ల కలిగే పర్యావరణ ముప్పును కొంతమేరకు తగ్గించే లక్ష్యంతోనూ తమ సంస్థ ఆధ్వర్యంలో జాతర ప్రాంగణంలో అక్కడక్కడ 8 చెత్త కుండీలను ఏర్పాటు చేసినట్లు యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూతి భద్రి తెలిపారు. ఇలా ఏర్పాటు చేసిన కుండీలపై పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించే కొటేషన్స్‌ను కూడా రాయించడం విశేషం. ఆదివాసీ బిడ్డగా సామాజిక స్పృహతో తనవంతు సాయంగా చేపట్టిన ఈ పనులకు రూ.25 వేలు ఖర్చు చేసినట్లు భద్రి తెలిపారు. జాతర సమయంలోనే కాకుండా తర్వాత కూడా ఈ చెత్త కుండీలు ఇక్కడ ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయం అంటున్నారు భక్తులు.

# అమ్మవారిపేట సమ్మక్క సారక్క జాతరలో బ్రీఫింగ్ నిర్వహించిన ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్

**కాజీపేట్ జనవరి27(ప్రభాతవార్త)**



సబ్ డివిజన్ ఫోర్స్ సిటీ గార్డ్ బృందాలతో కలిసి మేడారం అమ్మవారిపేట జాతర గురించి బ్రీఫింగ్ నిర్వహించిన మడికొండ ఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్ మాట్లాడుతూ ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే, బందోబస్తు సమయంలో చేయవలసినవి చేయకూడనివి, మంచి ప్రవర్తనను కొనసాగించమని వారికి సూచించాను. సమస్యలను పరిష్కరించడానికి ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు.

# పలువురికి సర్పంచ్ పరామర్శ

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**



పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన వార్డు సభ్యురాలు గోనే శిరీష భర్త శోభన్‌బాబుకు ఇటీవల శస్త్రచికిత్స జరగగా సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ మంగళవారం పరామర్శించారు. అదేవిధంగా అదేవిధంగా కలకత్తతండాకు చెందిన మాజీ పెసా కార్యదర్శి వాంకుడోతు సోమన్న భార్య నీలకు కూడా ఇటీవల శస్త్రచికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను కూడా పరామర్శించారు. చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన బేతం నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ వెంట డిసిసి కార్యదర్శి కొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ నాయకులు ఎండి రసూల్, శివరాత్రి సంపత్, వార్డు మెంబర్ వాంకుడోతు శ్రీను పాల్గొన్నారు.

# జాతరకు సెలవులివ్వాలి

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**

తెలంగాణ మహాకుంభమేళాగా నిర్వహించుకునే మేడారం జాతరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న డిమాండ్ చేసారు. ఈనెల 28 నుండి 31 వరకు జాతర జరుగుతున్న క్రమంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చేందుకు పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఆయన వెంట మేడ వెంకన్న, కొట్టెం రవి, రేగ సాంబయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్‌కు గురురత్న అవార్డు

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**




గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరుశురాములు గురురత్న టీచర్స్ అవార్డు అందుకున్నారు. చెన్నయ్‌కి చెందిన ఎంజిఆర్ మారిటైం ఫౌండేషన్, ఎఎంఇటి యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో అందించే గురురత్న అవార్డు పొందేందుకు ఈ సంవత్సరం జరిగిన ఎంపికల్లో పరుశురాములుకు ఆ అవార్డు పొందే అవకాశం దక్కింది. కాగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికైన పరుశురాములుకు ఆయా సంస్థల ప్రతినిధులు గురురత్న టీచర్ అవార్డును అందజేసారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

-ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు 14 మంది నోడల్ అధికారులను నియామకం

-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ మహేందర్ రెడ్డిలతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియలను పకడ్బందీగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసిసి టీములు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు. మున్సిపల్ ఎన్నికలను కూడా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, నామినేషన్ ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పక్షపాతత్వం పాటించాలని తెలిపారు. విధుల్లో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. డీజీపీ శివదర్ రెడ్డి మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో సుమారు 2 వేల మంది పోలీసులు పాల్గొంటారని, 24/7 ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌ను డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రతా దృష్ట్యా 1800 లైసెన్స్ ఆయుధాలను కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు 14 మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జోన, డిఆర్డిఓ బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'సారే కావాలి..కారే రావాలి'

-కాటారంలో దుర్గం కుమార స్వామి పాదయాత్రకు ఘనస్వాగతం

కాటారం, జనవరి 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని, కేసీఆర్ నాయకత్వం రాష్ట్రానికి అవసరమని నినదిస్తూ చెన్నూరు నియోజకవర్గం ఏదులబంధం నుండి పాదయాత్ర చేపట్టిన దుర్గం కుమారస్వామికి కాటారం మండల కేంద్రంలో ఘనస్వాగతం లభించింది. బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

-కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం..

ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ గారి సుపరిపాలనలో రాష్ట్రంలోని రైతులు, మహిళలు, మరియు అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆర్థిక పురోగతిలో మొదటి స్థానంలో నిలిచిందని వారు గుర్తు చేశారు.

-కాంగ్రెస్ వైఫల్యాలపై విమర్శలు..

420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గడిచిన రెండేళ్ల కాలంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని నాయకులు విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు మరియు ఉద్యోగులు చెప్పుకోలేని కష్టాలు అనుభవిస్తున్నారని, పాత రోజులు మళ్లీ రావాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వారు ఆకాంక్షి ంచారు.

-దిగ్విజయంగా సాగాలని ఆకాంక్ష..

కుమారస్వామి తలపెట్టిన ఈ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని, సమ్మక్కసారలమ్మల ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరికీ మేలు జరగాలని నాయకులు వేడుకున్నారు. ప్రజల కళ్లల్లో ఆనందం చూడాలంటే మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం చారిత్రక అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, ప్రతాపగిరి సర్పంచ్ ఊర వెంకటేశ్వరరావు, గాలి సదవలీ, మండల అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్, కాటారం టౌన్ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, నాయకులు కొండపర్తి రవి(రమేష్), సమ్మయ్య, అంజి, తుకారం, ఇతర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల దాతృత్వం అభినందనీయం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :



రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే దక్షిణ భారతదేశ కుంభమేళగా భావించే మేడారం జాతర నేపథ్యంలో" పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ కార్యక్రమాల్లో భాగంగా ఆర్యవైశ్యుల దాతృత్వం అభినందనీయమని కాకతీయ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అన్నారు. వరంగల్ ఆర్యవైశ్య బాలికల వసతి గృహ అధ్యక్షులు, వరంగల్ వాసవి క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, ప్రముఖ నిర్మాణ సంస్థ సంస్కృతి బిల్డర్స్ అండ్ డెవలపర్స్" అదినేత చందా రఘువీర్ రూ.12వేల విలువైన 1200 చేతి సంచులను అందచేయగా, వాటిని కేయూ పరిపాలన భవనం ముందు విడుదల చేసి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు మేడారం జాతరలో భక్తులకు ప్రసాదం కౌంటర్ వద్ద ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా ఈ బ్యాగులను అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య ఎస్. నరసింహ చారి, డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ ఆర్. భారవి శర్మ, డాక్టర్ సోమయ్య, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల, పర్యవేక్షకులు నర్మద.పి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు చందా రఘువీర్, చందా సందీప్ లను అభినందించారు.

## తెలంగాణ నూతన రాష్ట్ర కమిటీలో కేయూ విద్యార్థులకు చోటు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :





ఖమ్మం జిల్లాకేంద్రంలో ఈనెల 23, 24, 25 తేదీలలో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలో నూతనంగా ఎన్నికైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీలో కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఏడుగురు విద్యార్థులకుచోటు దక్కింది. వారిలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బి.నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బోయినపల్లి అజయ్, రాష్ట్రకమిటీ సభ్యులుగా బోట్ల గౌతం, బి.బాలకృష్ణ, దండు వినయ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్‌గా వి.కావ్య, కోకన్వీనర్ గా పి.అనూష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## డ్రగ్ ఇన్స్పెక్టర్ జన్ను కిరణ్‌కుమార్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :



ఫార్మసీ కళాశాల పూర్వపు విద్యార్థి జన్ను కిరణ్‌కుమార్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిజి శానువాజ్ ఖాసిం ఐపీఎస్ చేతుల మీదుగా ఉత్తమ డ్రగ్ ఇస్పెక్టర్ గా అవార్డు తీసుకున్న సందర్భంగా ఫార్మసీ అధ్యాపక బృందం పుష్ప గుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కృష్ణవేణి, ఆచార్య సమ్మయ్య మాట్లాడుతూ కిరణ్ ఉత్తమ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా అవార్డు తీసుకున్నందుకు కేయూ ఫార్మసీ కళాశాలకు చాలా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సారంగపాణి డాక్టర్ బి నాగరాజు, డాక్టర్ సాహెద, డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత డాక్టర్ ఉషాకిరణ్, డాక్టర్ సుజాత, డాక్టర్ సుకన్య, డాక్టర్ శశిధర్, డాక్టర్ సంగీత్, డాక్టర్ సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## అర్హులైన ప్రతీ దివ్యాంగుడికి ప్రజాప్రభుత్వం అండగా ఉంటుంది

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, జనవరి27, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన అర్హులైన దివ్యాంగులకు ఎలక్ట్రికల్ స్కూటీలు, విద్యార్థులకు ల్యాప్ టాప్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దివ్యాంగులు స్వావలంబనతో గౌరవంగా జీవించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత కలిగిన ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.!!యాదవకాలనీలో కొత్త విద్యుత్ లైన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే..భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని యాదవకాలనీ 5వ వార్డు లో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్విచ్చాన్ చేసి ప్రారంభించారు.

## తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాజేందర్



గణపురం(భూపాలపల్లి), జనవరి 26, ప్రభాతవార్త

గణపురం మండల కేంద్రానికి చెందిన రేపాక రాజేందర్ తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాజేందర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలు మల్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంతో కాలంగా వడ్డెర సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాజేందర్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. నా ఎన్నికకు సహకరించిరాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలు మల్లుకు వడ్డెర కుటుంబ సభ్యులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హోమ్ హెల్త్ కేర్ తో సమగ్ర సంరక్ష

ప్రభాతవార్త సుబేదారి:

మెడికవర్ హాస్పిటల్, వరంగల్ తమ రోగి కేంద్రిత వైద్య సేవల నిబద్ధతను మరోసారి చాటుతూ, ఆసుపత్రిలో అందించిన సమగ్ర చికిత్స అనంతరం ఇంటివద్ద కూడా నిరంతర వైద్య సహాయం అందించే మెడికవర్ హోమ్ హెల్త్ కేర్ సేవలను విజయవంతంగా అమలు చేసింది. 86 సంవత్సరాల వయసున్న పి. రామానుజ చారి అనే పురుష రోగి నిద్రమత్తు మరియు మింగడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో చేరారు. ఆయనకు కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. గిరీష్ లోయా గారి పర్యవేక్షణలో చికిత్స అందించగా, డా. లక్ష్మణ్ (కన్సల్టెంట్ యూరాలజీ) మరియు డా. వెంకటేశ్వరరావు (కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజీ) గార్ల నుంచి నిపుణుల సలహాలు తీసుకున్నారు. విస్తృత వైద్య పరీక్షల అనంతరం రోగికి మెటబాలిక్ ఎన్‌సెఫలోపతి, పార్కిన్‌సన్ వ్యాధి, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్, బీనైన్ ప్రోస్టాటిక్ హైపర్‌ప్లాసియా , షుగర్ మరియు అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఎమ్ఆర్ఐ బ్రెయిన్‌లో డిజెనరేటివ్ మార్పులు కనిపించగా, ఎలక్ట్రోలైట్స్ మరియు ఈఈజీ పరీక్షలు సాధారణంగా ఉన్నాయి. ఆహారం అందించేందుకు ఎండోస్కోపీ మార్గదర్శకంతో రైల్స్ ట్యూబ్ అమర్చారు. మూత్రంలో రక్తస్రావం కనిపించడంతో యూరాలజీ విభాగం సలహా మేరకు క్యాథెటరైజేషన్ మరియు బ్లాడర్ ఇరిగేషన్ చేపట్టారు.

# ఊరి కోసం ఉత్సాహంగా విధుల్లో గ్రామ అమాత్యులు

ధర్మసాగర్ జనవరి 27( ప్రభాతవార్త)



:రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా విలేజీ కేబినేట్ ను ప్రవేశపెట్టిన ముప్పారం గ్రామ పంచాయతీలో బాద్యతలు చేట్టిన వివిధ శాఖల బాద్యులు మంగళవారం ఉత్సాహంగా వారి విధుల్లో నిమగ్నమయ్యారు. గ్రామ ఉప సర్పంచ్ విద్యుత్ శాఖ బాద్యుడిగా బాద్యతలు స్వీకరించిన తాళ్లపల్లి కుమరస్వామి గ్రామంలో విద్యుద్దీపాలు విద్యుత్ సరఫరాపై స్థానిక లైన్ మెన్ హెల్పర్ తో సమీక్ష జరిపి వీధుల్లో కొత్త విద్యుద్దీపాలు అలంకరించి ఆకర్షణగా నిలిచారు. పాఠశాల విద్య బాద్యుడిగా నరేండ్ల రాజేశ్ ఇద్దరు చిన్నారులను ప్రభుత్వ బడిలో చేర్పించారు. గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహించవద్దన్న పాలకవర్గ తీర్మాణం మేరకు రాజేశ్ చొరవ తీసుకుని బడి పిల్లలను సర్కారీ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. పంచాయతీ రాజ్ విభాగ బాద్యురాలిగా వేల్దండి శ్వేత విద్యాసాగర్ పంచాయతీల పారిశుద్యం పెన్షన్ల వితరణ కార్యక్రమంలో ఉన్నారు. గ్రామ పంచాయతీలో దగ్గరుండి తపాలాశాఖ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేపించి వృద్దులకు వితంతువులకు పెన్షన్లు ఇప్పించారు. ముప్పారంలో గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను ఆ శాఖ బాద్యురాలు గోకల ప్రణీతా సలీం సందర్శించి అక్కడి సౌకర్యాలపై సమీక్షి ంచారు. పేద రోగులకు రోజువారిగా మందులు వైద్య పరీక్షలు చేసే విధంగా సిబ్బందితో మాట్లాడారు. అలాగే గ్రామంలో లింగ నిర్ధారణ పరీక్షలను నియంత్రించాలని అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. రోడ్లు పౌరసరఫరాల బాద్యుడైన కందురూరి విజయంచదర్ గ్రామంలో సీసీ రోడ్ల ఏర్పాట్లపై బీసీ కాలనీలో రేషన్ పంపిణీపై గ్రామస్థులతో కలిసి మాట్లాడారు. గ్రామ కార్మిక సంక్షేమ బాద్యురాలిగా బాద్యతతలు చేపట్టిన 12 వ వార్డు సభ్యురాలు కర్నే రాధా గణేశ్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న కార్మికులు టైల్స్ వర్కర్లతో మాట్లాడారు. అలా బాద్యతలు చేపట్టిన 24 గంటల్లోపే వార్డు సభ్యులు తమ విధులు బాద్యతల పట్ల అప్రమత్తంగా ఉండడం అభినందనీయమని ఈ సందర్భంగా సర్పంచ్ గుంటిపల్లి రేణుక హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అబివృద్ది కార్యక్రమాలలో ప్రజలను ప్రజాప్రతినిధులను భాగస్వామం చేసి మండల జిల్లా అధికారులతో సమన్వయంతో ముందుకు సాగుతామని అన్నారు.

# పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలి

జనవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించడం లేదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. హన్మకొండ జిల్లా ఆప్కారి శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ సూపరిండెంట్ జి. సరిత కు మోకుదెబ్బ ఆధ్వర్యంలో గీత కార్మికుల సమస్యలపై మంగళవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెండింగ్ ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్ష ల్రు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటన చేయడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు ఒక్కరికి కూడా నష్ట పరిహారం, హాస్పిటల్ ఖర్చులు, పింఛన్ మంజూరు చేయలేదన్నారు. కల్లుగీత కార్మిక సమస్యల మీద ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. 50 సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికులందరికీ పెన్షన్ సైట్ ఓపెన్ చేసి వృత్తి పింఛన్ అందరికీ ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం టూవీలర్ బైకులు వెంనే ఇవ్వాలని, ఏజెన్సీ ఏరియాలో రద్దయిన



సొసైటీలను తక్షణమే స్పందించి పునరుద్ధరణ చేసి కల్లు గీత కార్మికులను ఆదుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, వరంగల్ జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, మోకుదెబ్బ దుగ్గొండి మండలం కోశాధికారి బోల్లేపల్లి రాజు గౌడ్, ముంజాల రాజు గౌడ్, ఐలు రమేష్ గౌడ్, బోనగాని వినోద్ గౌడ్, బొమ్మగాని శ్యాంసుందర్ గౌడ్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల జోలికి రావద్దు

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

జనవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జోలికి రావద్దని ప్రభుత్వం మాజీ చీఫ్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ భద్రకాళి గుడి వద్ద ఉన్న చెరబండ రాజు నగర్ వాసుల విజ్ఞప్తి మేరకు వారి గుడిసెలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బడుగుల గుడిసెలు కూల్చారు, చిరు వ్యాపారుల పొట్టకొట్టారు, ఇప్పుడు పేదల ఇళ్లు కూల్చుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అని పేదల ఇళ్లు కూల్చుతున్నారు. మా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద గుడిసెల వాసులకు పట్టాలు ఇచ్చాం, ఇక్కడి పేదలకు నీటి, కరెంట్ వసతిని కల్పించడం జరిగింది .30 ఏళ్లుగా ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న పేదలను ఉన్నఫలంగా ఖాళీ చేయండి అనడం, కూల్చివేస్తామనడం అన్యాయం. గుడిసె వాసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నల్ల నీళ్ల ఆపి వారిని ఇబ్బందుల గురిచేస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. చెరబండ రాజు నగర్ వాసుల తరపున



న్యాయ పోరాటం చేస్తాం. ఇక్కడి ప్రజలకు వెంటనే నీటిని సరఫరా చేయాలి. అధికార పార్టీ నేతల మాటలు విని పేదలను రోడ్డున పడేయాలని చూస్తున్నారు. రాజ్యాంగం, పేదల ప్రభుత్వమని అనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపారుల పేదల జీవితాలను ఆగం చేస్తుంది. కాగా బాధితులు స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఖాళీ చేయబోమని తెలిపారు. తరతరాలుగా ఇక్కడే జీవనం కొనసాగిస్తున్నామని, నిలిపివేసిన నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, మేయర్ మాకు సహకరించాల్సింది పోయి మా ఇళ్లను గుడిసెలను కూలుస్తామని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# జాతరలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

: నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఆత్మకూర్ ప్రభాత వార్త జనవరి 27



:అగ్రంపాడు శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా గతంలో చోటుచేసుకున్న గొడవలు, అవాంఛనీయ సంఘటనలు ఈసారి పునరావృతం కాకుండా పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు. భక్తులకు రక్షణ కవచంలా నిలిచి వనదేవతల దర్శనం సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంతాన్ని నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ కలిసి సందర్శించారు. ముందుగా వనదేవతలకు పూజారులు ఘన స్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం జాతరకు వచ్చే ప్రధాన రహదారులు, రూట్ మ్యాప్‌ను పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఈవో అద్దంకి నాగేశ్వరరావును జాతరకు వచ్చే భక్తుల సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్షలాదిమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, గత జాతరల సమయంలో చోటుచేసుకున్న చిన్నపాటి గొడవలు, అపార్థాలు ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తుల పట్ల పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం కల్పించాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనన్నారు. 24 గంటల పాటు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలతో గస్తీ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు తలెత్తితే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరక్ష ్యర్లు లేదా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతర పూర్తయ్యే వరకు పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు ,ఆత్మకూర్ సిఐ సంతోష్, పోలీసులు, పూజారులు, అధికారులు పాల్గొన్నారు.

# పెట్టుబడుదారుల సేవలో బిజెపి ప్రభుత్వం

జనవరి 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: గడిచిన 12 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారుల సేవలో బిజెపి ప్రభుత్వం ఉందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు. మంగళవారం హనుమకొండ లోని సిఐటియు కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం టీ. ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ బిజెపి పాలనలో మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్మిక, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం భారత కార్మిక వర్గాన్ని, ప్రజలను శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధనికులు పేదల మధ్య తీవ్ర అంతరాలు పెరుగుతున్నాయని దీనికి మోడీ అనుసరిస్తున్న సరళీకరణ, ఆర్థిక విధానాలే కారణమని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. 77 సంవత్సరాల గణతంత్ర దినోత్సవంలో భారత రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి పరిపాలన కొనసాగిస్తూ దేశంలో కార్మిక వర్గంపై, రైతాంగం పై దాడి తీవ్రతరం చేస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి పెట్టుబడిదారులు ఏదేచ్ఛగా కార్మిక శ్రమను దోచే విధంగా కార్మిక కోడుల రూపకల్పన జరిగిందని భాస్కర్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కారుచౌకగా పెట్టుబడుదారులకు అమ్మేస్తున్నారని మండిపడ్డారు. బ్యాంకులో ఎల్ఐసి లలో 100!! ప్రైవేటు పెట్టుబడులను పెట్టడానికి పార్లమెంటులో తీర్మానం చేసి దేశ సంపదను కొల్లగొట్టే విధంగా చట్టాలను మారుస్తున్నారని, దేశ సంపదలైన ఆరవలి పర్వతాలు ఖనిజ సంపదను మొత్తం ఆధాని. అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పనంగా ఇస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ జి. ప్రభాకర్ రెడ్డి, బొల్లారపు సంపత్, సంగాల మొగిలి, శ్రీనివాస్, బరుపట్ల మహేష్, మెట్టు రవి, డి భాను నాయక్, లతోపాటు ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు..

